# మహాత్మగాంధీ ఆశయ సాధనకు పాటు పడాలి





ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

సోమవారం 03, అక్టోబర్ 2022 16 పేజీలు


# ఆశా.. నిరాశేనా!



## పని బారెడు..జీతం మూరెడు

- శ్రమకు తగిన వేతనం ఏది
- గ్రామీణ ఆరోగ్యానికి మూల స్తంభాలు
- ప్రసవాలు, శిశు మరణాలు తగ్గింపులో కీలకం
- ప్రభుత్వ ప్రోత్సహకాలు తప్ప నియమిత జీతాలేవీ?


2లో...




ఆశా వర్కర్ల పరిస్థితి రానురాను ఆగమ్యగోచరంగా ఉంది. ఉద్యోగ భద్రత లేక జీవన నాణ్యత ప్రమాణాలు కొరవడి వెట్టిచాకిరి చేస్తూ బానిస బతుకులతో కాలం వెళ్లదీస్తున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశల పల్లకిలో ఆశా వర్కర్ల పరిస్థితి దినదిన గండంగా ఉంది. పని బారెడు.. జీతం మూరెడు అన్న చందంగా శ్రమకు తగిన వేతనాలు నేటికి కూడా లభించటం లేదు. కేవలం ప్రభుత్వ ప్రోత్సహాలు తప్ప నియమిత జీతాలు లేకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. రఘునాథపాలెం, ప్రభాతవార్త:



దేశ స్థాయిలో జిల్లాకు గుర్తింపు రావడం

# గర్వ కారణం


2లో...


- సాధించింది కొంతే.. సాధించాల్సింది చాలా ఉంది
- ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకాలు, మంత్రి పువ్వాడ సూచనలతో ఇంతటి గుర్తింపు
- అవార్డ్ ద్వారా లభించిన గౌరవం బాధ్యతను మరింత పెంచింది
- సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు : భద్రాద్రి జిల్లా కలెక్టర్ అనుదీప్

# బయటికొస్తున్న బాధితులు

- గాంధీ జయంతి నాడు కూడా మూతపడని బెల్టుషాపులు
- ఆబ్కారి పోలీసులను ఆశ్రయించినా నో యాక్షన్



పాల్వంచ కేటీపీఎస్‌కు వెళ్లే లైన్‌లో ఉన్న బెల్టు షాపు వద్ద రాత్రి సమయంలో ఉన్న మందుబాబులు


16లో...




# నేడు సద్దుల బతుకమ్మ

నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ ఘనంగా నిర్వహించనున్నారు. సద్దుల బతుకమ్మను అందంగా పేర్చి గౌరమ్మకు పూజలు నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం ప్రధాన కూడళ్ళలో, గ్రామాల్లో బతుకమ్మ ఆటలు జోరుగా సాగుతాయి. తర్వాత బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేస్తారు. అక్కడే ప్రసాదాలను స్వీకరిస్తారు.


2లో...


భద్రాద్రి కొత్తగూడెం, ప్రభాతవార్త






ప్రధాని, హోమ్ మంత్రులను..

# తరమి కొట్టాలి





2లో...


-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

నేలకొండపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్తః కార్మిక వర్గాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోన్న ప్రధాని నరేంద్రమోడి, కేంద్ర హోమ్‌శాఖ మంత్రి అమిత్‌షాలను కార్మికులు తరిమికొట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. కార్మిక వర్గాల చట్టాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర బిజేపి ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు.

# ఆశా.. నిరాశేనా!

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటింటా సందర్శించి అందరి యోగక్షేమాలు తెలుసుకునే సందర్భాల్లో ముందుగా గుర్తుకు వచ్చేది ఆశా వర్కరు. ప్రతి నిత్యం పౌష్టికాహారం,పారిశుధ్యం,ఆరోగ్యకర అలవాట్ల విషయాలను ప్రజలకు వివరిస్తుంటారు. ప్రధానంగా సురక్షిత ప్రసవాలు,తల్లిపాల ప్రాధాన్యత,శిశు సంరక్షణ, తదితర వ్యాధులపై చైతన్యాన్ని కల్పిస్తున్నారు.జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకం కింద 2005లో ఆశా వర్కర్ల వ్యవస్థ ఏర్పడింది. ప్రతి 1000 మంది జనాభాకు ఒక ఆశా వర్కర్ పనిచేస్తున్నారు. వీరి నియామకం జరిగి 17 ఏండ్లు కావస్తున్నా గ్రామాల్లో కీలక భూమిక పాత్ర నిర్వహిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య సేవలను పటిష్టం చేయటంలో వీరి దినసరి విధులు కొనసాగిస్తున్నారు. ఆసుపత్రులలో ప్రసవాల పెరుగుదల, శిశు మరణాలను తగ్గించటంలో ఆశావర్కర్లతో ప్రధానపాత్ర.గ్రామీణ భారత ఆరోగ్యానికి మూల స్తంభాలుగా ఉన్నటువంటి ఆశా వర్కర్ల పరిస్థితి రానురాను ఆగమ్యగోచరంగా ఉంది. ఉద్యోగ భద్రత లేక జీవన నాణ్యత ప్రమాణాలు కొరవడి వెట్టిచాకిరి చేస్తూ బానిస బతుకులతో కాలం వెల్లదీస్తున్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశల పల్లకిలో ఆశా వర్కర్ల పరిస్థితి దినదిన గండంగా ఉంది.పని బారెడు.. జీతం మూరెడు అన్న చందంగా శ్రమకు తగిన వేతనాలు నేటికి కూడా లభించటం లేదు. కేవలం ప్రభుత్వ ప్రోత్సహాలు తప్ప నియమిత జీతాలు లేకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. గ్రామీణ ఆరోగ్య రంగంలో సమస్యలతో పనిభారం పెరిగి జీతాలు పెరగకపోవడంతో సీతకన్ను వేస్తుంది.వీరి సేవలను గుర్తించిన శాశ్వత ఉద్యోగులుగా పరిగణించడంలేదు.ప్రజా ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పనికి ఆశా వర్కర్లే గుర్తుకు వస్తుంటారు. ఆశా వర్కర్లు నిర్వహిస్తున్న టిబి నిర్మూలన,మాతాశిశు సంరక్షణ, డెంగ్యూ వంటి వ్యాధుల నియంత్రణ తదితర అంశాల్లో వీరి శ్రమను వెలకట్టలేము.కేంద్ర ప్రభుత్వం నిబంధనలు అనుగుణంగా పనిభారాన్ని తగ్గించి వేతనాల పెంపు తదితర సౌకర్యాల కోసం ఏండ్ల తరబడి పెట్టుకున్న ఆశలు నెరవేరడం లేదు. ప్రతి ఏటా సమ్మెలు,ధర్నాలు,విధులు బహిష్కరించి రోడ్డున పడ్డా కూడా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉదాసీన వైఖరి అవలంభిస్తున్నాయి. తమకు కనీస వేతనంగా రూ.15 వేలు చెల్లించాలని, ఆదివారం సెలవు లేకపోవడంతో కూడా పనిభారం దీనిపై పడుతుంది. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 27 వేల మంది ఆశా వర్కర్లు విధులు నిర్వహిస్తున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. కనీసం ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే ప్రసూతి సెలవులు కూడా వారానికి ఒక రోజైనా అమలుకు నోచుకోవడం లేదు. గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ఉప ఆరోగ్య కేంద్రాల్లో అత్యుత్తమ వైద్య సేవలు ఆశా వర్కర్ల ద్వారానే అందుతాయి. ప్రభుత్వ పథకాలు విజయవంతం కావాలన్నా వీరి పట్ల కనువిప్పు కలగాల్సిన అవసరం ఉంది. విధి నిర్వహణలో సరైన రక్షణ, వాహన సౌకర్యాలు స్కీం వర్కర్లుగా కాకుండా ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలనే ప్రధాన డిమాండ్ ఉంది. విధుల నిర్వహణలో అనార్యో కారణాల రీత్యా ప్రమాదవశాత్తు మరణిస్తే గ్రూప్ ఇన్సూరెన్స్ సదుపాయం కూడా అందటం లేదు. అర్హతలను బట్టి సర్వీస్‌ను పరిగణంలోకి తీసుకొని సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్ల సామార్థ్యాలపెంపుదల, కుటుంబ భారాలను దృష్టిలో పెట్టుకొని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రాదేయపడుతున్నారు.

# దేశ స్థాయిలో జిల్లాకు గుర్తింపు రావడం గర్వకారణం.. కలెక్టర్ అనుదీప్

కొత్తగూడెం, ప్రభాతవార్త

స్వచ్ఛత, పరిశుభ్రత పల్లె ప్రగతి కార్యక్రమాలకు దేశస్థాయిలో భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు స్వచ్ఛత అవార్డు లభించటం హర్షణీయమని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. స్వచ్ఛ భారత్ దివాస్ సందర్భంగా ఆదివారం ఢిల్లీలో నిర్వహించిన స్వచ్ఛ అవార్డుల కార్యక్రమంలో కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహణకు పెద్దపీట వేసినట్లు ఆయన చెప్పారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో గ్రామీణ్‌లో గ్రామాల్లో పారిశుద్ధ్యం కార్యక్రమాల నిర్వహణ అమలుతీరుపై దక్షిణాది రాష్ట్రాలలో ప్రభుత్వ అధికారుల బృందం నిర్వహించిన సర్వేలో మన జిల్లాకు మూడవ స్థానం లభించినట్లు ఆయన తెలిపారు. పారిశుద్ధ్యం కార్యక్రమాలు అమలు పర్యవేక్షణకు ఈ సంవత్సరం జనవరి 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు అధికారుల బృందం జిల్లాలో పర్యటించినట్లు తెలిపారు. ఆ అధికారులు పర్యటనలో ఇచ్చిన నివేదికలను అనుసరించి తిరిగి ఏప్రిల్ 21వ తేదీన ప్రత్యేక అధికారుల బృందం జిల్లాలో పర్యటించి అవార్డును ప్రకటించారని చెప్పారు. అధికారులు అందజేసిన నివేదిక ఆధారంగా భారత ప్రభుత్వం మన జిల్లాకు 3వ స్థానం ప్రకటించిందని ఆయన వివరించారు. పల్లె ప్రగతిలో చేసిన అన్ని పనులకు ఫలితంగా మన జిల్లాకు అవార్డు లభించటం సంతోషంగా ఉందని చెప్పారు. పల్లె ప్రగతి కార్యక్రమాల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ జారీ చేసిన మార్గదర్శకాలు, ఇంఛార్జి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సలహాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు లభించిందన్నారు. సాధించింది కొంతే అని సాధించాల్సింది ఇంకా ఉందన్నారు. ఈ విజయంలో భాగస్వాములపైన, ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయిలో సర్పంచులు, కార్యదర్శులు, వార్డు అధికారులు, మండల స్థాయి యం.పి.డిఆ.ఒ.లు, ఎం.పి.ఒ.లు, మండల ప్రత్యేక అధికారులు, డీఆర్డీవో, డిపిఓ, జెడ్పీ సీఈవోలను ప్రత్యేకంగా అభినందించారు. మన జిల్లాకు లభించిన ఈ గౌరవం మరింత బాధ్యతలను పెంచిందని ఆయన చెప్పారు. మన జిల్లా మున్ముందు జాతీయ స్థాయిలో మరిన్ని అవార్డులు సాధించాలని, ఇందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులు ప్రజల సహకారంతో ముందుకు పోతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో మధుసూదన్‌రాజు, డిపిఓ రమాకాంత్, ఎస్పీయం కన్సల్టెంట్స్ రేవతి, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖైదీలందరూ పేరుప్రతిష్టలు సంపాదించాలి

–ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు, ఏఎస్పీ రోహిత్‌రాజ్

భద్రాచలం, ప్రభాతవార్త :



మానవులుగా జన్మించిన తరువాత క్షణికమైన ఆవేశంలో తప్పులు చేయడం మానవులకు సహజమని, అనవసరంగా పొరపాట్లు చేసి జైలుకు రావడం వలన సమాజంలో అప్రతిష్ట పాలు కావడమే కాక, మీ కుటుంబాలకు కూడా చెడ్డపేరు వచ్చేఅవకాశం ఉన్నందున ఎటువంటి తప్పులు చేయకుండా ఇది కేవలం గుణపాఠంగా భావించి, జైలు నుండి విడుదల కాగానే మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్‌పోట్రు సంబంధిత ఖైదీలు సూచించారు. ఆదివారం గాంధీజయంతి సందర్భంగా భద్రాచలంలోని సబ్ జైలులో నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి, సబ్‌జైలులోని పరిసరాలను పరిశీలించి, గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధంజలి ఘటించిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్‌జైలులో అనుభవిస్తున్న ఖైదీలకు కొన్ని సూచనలు ఇస్తూ, ఇది కేవలం గుణపాఠంగా భావించి ఇక ముందు ఎటువంటి తప్పులు చేయకూడదని, మనకు మహాత్మాగాంధీ చూపించిన మార్గంలో నడుచుకుంటూ సత్యం, అహింస అన్న సూత్రాలను పాటించి గాంధేయవాదాన్ని అలవర్చుకోవాలని, ఎన్ని అవాంతరాలు వచ్చినా సత్యమును మాత్రమే పలకాలని, అబద్ధం చెప్పకూడదని, ఎదుటి మనిషి కావాల్సిన కొన్ని హింసను ప్రేరెపిస్తే తొందరపడి తప్పులు చేయకూడదని, దీనిని ప్రతిరోజు మననం చేసుకుని హింసను విడనాడి అహింసా మార్గంలో నడవాలని, జైలు నుండి బయటకు వెళ్ళిన తరువాత మంచి పనులు ప్రారంభించి మీ యొక్క జీవితాన్ని బాగు చేసుకుని మీ కుటుంబానికి ఆసరాగా ఉండాలని ఆయన అన్నారు. అనంతరం ఏఎస్పీ రోహిత్‌రాజ్ మాట్లాడుతూ .. ఖైదీల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, మీరు తెలిసి తెలియక తప్పులు చేసిన జైలుకు వచ్చిన తరువాత మీలో మార్పు రావాలని, పోలీసు శాఖ కోరుతుందని మీరు ఖైదీలమని ఆలోచన నీ మనస్సులో కలుగకుండా ఇల్లును మరిపించేలా చక్కటి వాతావరణంలో ఉండేవిధంగా జైలు అధికారులు మీ టప్ల శ్రద్ధ చూపడం చాలా బాగుందని ఆయన అన్నారు. మీరందరూ సత్ప్రవర్తనంతో కలిసిమెలిసి ఉండి జైలు నుండి విడుదల కాగానే సొసైటీలో మంచిపేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని, ఇకముందు ఎటువంటి తప్పులు చేయని అని ధృడసంకల్పంతో మనస్సులో అనుకొని స్వేచ్ఛగా జీవించే విదంగా మీ యొక్క జీవితాన్ని బాగు చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం గాంధీ జయంతి సందర్భంగా వివిధ క్రీడలలో గెలుపొందిన మహిళా ఖైదీలకు, పురుషులుక బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీవో భద్రాచలం ప్రత్యేక అదికారి నాగలక్ష్మీ, భద్రాచలం తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్, ఏపీపీ భద్రాచలం దుర్గాభాయి, సీ.ఐ నాగరాజు, ఐటీసీ ఛీఫ్ మేనేజర్ చెంగల్‌రావు, జైలు పర్యవేక్షకులు ఉపేందర్, జైలు వార్డెన్ రాము, పోలీసు శాఖ సిబ్బంది, ఖైదీలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సద్దుల బతుకమ్మ

(మొదటి పేజీ తరువాయి..)

పూలనే దైవంగా కొలిచే గొప్ప సంస్కృతి ఉన్న తెలంగాణ పండుగ బతుకమ్మ. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత బతుకమ్మ పండుగను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించింది. సంస్కృతి, సంప్రదాయాలకు ఇనుమడింపజేసేలా ఏటా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తోంది. ఉద్యోగాలు చేసే మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు వీలుగా విధుల నుంచి త్వరగా వెళ్లే వీలు కల్పిస్తోంది.

విద్యార్థినీలు బతుకమ్మ ఆడుకునేందుకు విద్యాసంస్థలకు ఎంగిలిపూల బతుకమ్మ రోజు నుంచే సెలవులు ప్రకటిస్తోంది. దీంతో చిన్నా పెద్ద అంతా బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకుంటారు. పండుగకు మరింత వన్నె తెచ్చేలా ఏటా రచయితలు, గాయకులు విడుదల చేస్తున్న బతుకమ్మ ప్రత్యేక పాటలు ఆందరిలో ఉత్సాహం నింపుతున్నాయి. పల్లె, పట్టణంలో పది రోజులు ఏఇంట చూసినా ఆడపడుచుల సందడే. ఉమ్మడిగా బతుకమ్మను పేరుస్తారు. బతుకమ్మలను పేర్చడంలోనూ వైవిధ్యం, కొత్తదనం కోసం గౌరమ్మకు సాబాగులు అద్దుతున్నారు. యువజన సంఘాలు, తెలంగాణ జాగృతి, విద్యాసంస్థల యాజమాన్యాలు, వ్యాపార సంస్థలు కూడా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్నాయి. తంగేడు. గునుగు, సీతమ్మ అల్లి, తామెర, బంతి, చామతి, టేకు, అడవి, తంగేడు తదితర రకాల పూలతో అలంకరస్తారు. సాయంత్రం బతుకమ్మలను కూడళ్ల వద్దకు తీసుకొచ్చి ఆడి, పాడుతూ దాండియా, కోలాటంతో ఆకట్టుకుంటారు. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకల్లో బతుకమ్మలను తీర్చిదిద్దడంలో యువతులు తమ ప్రత్యేకతను చాటుకున్నారు.

**నేడు సద్దుల బతుకమ్మ...**

తొమ్మిది రోజుల పాటు నిర్వహించే బతుకమ్మ పండుగ వాతావరణంలో సోమవారం నాడు సద్దుల బతుకమ్మ ఘనంగా నిర్వహిస్తారు. సద్దుల బతుకమ్మను పేర్చి గౌరమ్మకు పూజలు నిర్వహిస్తారు. విభిన్నంగా బతుకమ్మలను పూలతో పేర్చి అలంకరిస్తారు. అనంతరం సాయంత్రం ప్రధాన కూడళ్ళలో, గ్రామాల్లో బతుకమ్మ ఆటలు జోరుగా సాగుతాయి. తర్వాత బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేస్తారు. అక్కడే ప్రసాదాలను స్వీకరిస్తారు. ఈ కార్యక్రమంలో యువతీ, యువకులు, ఉత్సాహంగా పాల్గొంటారు.

# ప్రధాని, హోమ్‌మంత్రులను తరమి కొట్టాలి

(మొదటి పేజీ తరువాయి..)




ఆదివారం నేలకొండపల్లి లోని మాజీ శాసనసభ్యుడు స్వర్గీయ కర్నాటి కృష్ణయ్య నగర్ నందు ఏఐటియుసి 16వ జిల్లా మహసభను ఆయన ప్రారంభించారు. అంతకు ముందు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంభశివరావుకు సిపిఐ శ్రేణులు, అనుభంద ఏఐటియుసి సంఘాలనాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలుకుతూ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన ఏఐటియుసి జిల్లా మహసభలో కూనంనేని సాంభశివరావు మాట్లాడుతూ ఏఐటియుసి అంటే కార్మికుల గుండె చప్పుడని ఆయన చెప్పారు. ఎర్రజండా ఏఐటియుసి స్ఫూర్తితో పని గంటల హక్కు సాధించిన ఘనత కమ్యునిస్టులదేనని ఆయన చెప్పారు. కమ్యునిస్టు ఉద్యమాలను కొన్ని కుక్కమూతి పింజలు విచ్చిన్నం చేస్తున్నాయని ఆయన చెప్పారు. ఏఐటియుసి వారసులుగా ప్రతి గ్రామంలో సంఘాలు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. ప్రధాని నరేంద్రమోడి దేశ సంపదను ప్రయివేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారని ఆయన విమర్శించారు. దేశ సంపదను ప్రయివేట్‌పరం చేసేందకు కేంద్ర ప్రభుత్వం చట్టాలను చేస్తోందని ఆయన ఆరోపించారు. దాదాపు లక్ష కోట్లు విలువ చేసే విశాఖ ఉక్కు పరిశ్రమను 5లక్షల కోట్లకే విక్రయిస్తున్నారని ఆయన చెప్పారు. మతం, దేవుడు పేరుతో బిజేపి పార్టీ రాజకీయాలు చేస్తోందని ఆయన విమర్శించారు. కరోనా కంటే ప్రమాదకరమైంది బిజేపి పార్టీయేనని ఆయన చెప్పారు. సమస్యల పై నిలదీసి ప్రశ్నించేది కమ్యునిస్టులేనని ఆయన అన్నారు. సిపిఐ పార్టీ కార్యకర్తల పై తప్పుడు కేసులు బనాయిస్తున్న ఖమ్మం రూరల్ సిఐ చర్యలను నిరసిస్తూ త్వరలో సిపిఐ పార్టీ ఆధ్వర్యలో ఖమ్మం రూరల్ పోలీసు స్టేషన్‌ను ముట్టడిస్తామని ఆయన చెప్పారు. కమ్యునిస్టులు పౌరుషంగా సమస్యల పై పోరాడాలని ఆయన చెప్పారు. ఖమ్మం జిల్లాను కమ్యునిస్టు ఖిల్లాగా తయారు చేస్తామని ఆయన చెప్పారు. ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన భాద్యత కార్మికలదేనని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాదు, సహయ కార్యదర్శి దండి సురేష్, నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి బిజి క్లైమెంట్, సిపిఐ, ఏఐటియుసి, జిల్లా, మండల నాయకులు శింగు నర్సింహరావు, గాదె లక్ష్మీనారాయణ, చెరుకూరి వెంకటేశ్వరరావు, జాకీర్, యర్రబాబు, సీతామహలక్ష్మీ, కనకం జనార్ధన్, పిల్లి రమేష్ అప్పారావు, తోట రామాంజనేయులు, మారిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు





సత్తుపల్లి,అక్టోబర్ 02, ప్రభాతవార్త:
జాతి పిత మహాత్మాగాంధీ మరియు లాల్ బహద్దూర్ శాస్త్రి గారి జయంతి వేడుకలను
సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి మరియు లాల్ బహద్దూర్ శాస్త్రి చిత్ర పటానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పూల మాలలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ జాతి పిత మహాత్మాగాంధీ ఆనాడు దేశం కోసం శాంతి యుత , అహింస మార్గాలలో పోరాడిన మహనీయుడు మహాత్మాగాంధీ అని ఆయన అడుగు జాడలలో ప్రతి ఒక్కరు నడవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా మరియు లాల్ బ హద్దూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌కు చెందిన వికలాంగుడు కర్నాటి మణికంఠకు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వీల్ చైర్‌ను ఆదివారం అందజేయడం జరిగింది. ఇటీవల ఎమ్మెల్యే సండ్ర ఎన్టీఆర్‌నగర్ పర్యటనకు వెళ్లినప్పుడు వారి కుటుంబ సభ్యులు వికలాంగుడైన మణి కంఠకు వీల్‌చైర్ కావాలని కోరడంతో వికలాంగుడి యొక్క అవ సరాన్ని గుర్తించి మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా వీల్ చైర్‌ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కమిషన్ కె. సుజాత, డీసీసీబీ డైరెక్టర్, సొసైటీ అధ్యక్షులు చల్లగుళ్ల కృష్ణయ్య, మండల రైతు సమన్వయ కన్వీనర్ గాదె సత్యం, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వాసు, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, ఎ. విజయ నిర్మల, మల్లూరు పద్మావతి, షేక్. చాంద్ పాషా, అద్దంకి అనీల్, వీరపనేని రాధిక బాబి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, టీఆర్ఎస్ మండల యూత్ అ ధ్యక్షులు వల్లభనేని పవణ్ తదితరులు పాల్గొన్నారు.

# బెటాలియన్‌లో గాంధీ జయంతి వేడుకలు





సత్తుపల్లి,అక్టోబర్ 02, ప్రభాతవార్త:
మండల పరిధిలోని గంగారం 15వ గిరిజన బెటాలియన్‌లో జాతిపిత మహాత్మాగాంధీజీ ,
భారత మాజీ ప్రధాని లాల్ బహద్దూర్ శాస్త్రి, జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మహాత్మాగాంధీజీ , లాల్ బహద్దూర్ శాస్త్రి చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కమాండెంట్ సయ్యద్ జమీల్ పాషా మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలనల నుంచి దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టిన వారిలో గాంధీజీ ప్రథముడు అని, గాంధీజీ సత్యము, అహింస అనే నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి సహాయ నిరాకరణ, సత్యాగ్రహం ఆయన ఆయుదాలు అని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. మన దేశానికి రెండవ ప్రధాని మంత్రిగా పనిచేసి, స్వతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొని జై జవాన్... జై కిసాన్ నినాదాలను చేసిన మహానీయుడు లాల్ బహద్దూర్ శాస్త్రి అని కమాండెంట్ జమీల్ పాషా అన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు కమాండెంట్ ఎ. అంజయ్య, సహాయ దళాధిపతి ఆర్. నాగేశ్వరరావు, ఆర్ఐలు మరియు పీఆర్‌ఓకె. సాయిబాబు, ఆర్ఎస్ఐలు ఇతర అధికారులు పాల్గొన్నారు. అలాగే సత్తుపల్లి పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో జాతి పిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖా గ్రంథాలయంలో మహాత్మాగాంధీ విగ్రహానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు మరియు గురుజ్యోతి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తులూరి ప్రసాద్, లైబ్రరేయన్ లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, కిరాణా మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు వనమా వాసు, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు హాజరై మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. స త్తుపల్లి ఆర్టీసీ డిపోలోని గ్యారేజ్ ఆవరణలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి. విజయశ్రీ, ఎంఎఫ్ నారాయణ , కిరణ్ బాబు, సూపర్ వైజర్‌లు పాల్గొన్నారు.

## ఎస్టీలకు 10శాతం రిజర్వేషన్లు హర్షణీయం

**- ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రుణపడి ఉంటాం**

**- ప్రభుత్వవిప్,పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

మణుగూరు,ప్రభాతవార్త, అక్టోబర్02ః
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని ఎస్టీల అభివృద్ధి, సంక్షేమం కోసం 10శాతం రిజర్వేషన్ పెంచడం హర్షణీయమని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం హైదరాబాద్‌లో ప్రగతిభవన్ నందు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు కవితతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ పెంచడంపట్ల సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 10శాతం రిజర్వేషన్ పెంచడం పట్ల రాష్ట్రముఖ్యమంత్రి కేసీఆర్‌కు గిరిజనులం దరూ రుణపడి ఉంటారన్నారు. కొమరంభీం ఆశయా లకు అనుగుణంగా రాష్ట్ర పాలన సాగి స్తున్నా రన్నారు. ఆదివాసీల పోడుభూముల సమస్య పరిష్కరించిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. హైదరాబాద్‌లో ఆదివాసీ, బంజారా భవనాలను నిర్మించి అడివిబిడ్డల్లో ఆత్మగౌరవాన్ని నింపారని కొని యాడారు. రానున్న రోజుల్లో గిరిజనులకు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో అనేక అవకాశాలు కల్పించబోతున్నారని ఆయన తెలిపారు.



## సబ్ జైలులో ఖైదీల సంక్షేమ దినోత్సవం



సత్తుపల్లి,అక్టోబర్ 02, ప్రభాతవార్త:
సత్తుపల్లి సబ్ జైలులోని మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని సబ్ జైలు సూపరిండెంట్ హన్మంతరావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యమ్రానికి ప్రత్యేక జ్యుడిషియల్ రెండవ మెజిస్ట్రేట్ గోపాలరావు , స్టేషన్ ఫైర్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డిలు హాజరై సబ్ జైలు ఆవరణలో పూల మొక్కలు నాటారు. అనంతరం మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ముద్దాయిలను ఉద్దేశించి మాట్లాడుతూ చెడు మార్గంలో వెళ్లకుండా మంచి నడవడికను అలవరుచుకోవాలని మరలా జైలుకు రాకుండా సన్మార్గంలో వెళ్లి కష్టపడి కుటుంబానికి అండగా నిలవాలని మెజిస్ట్రేట్ గోపాలరావు, ఫైర్ ఆఫీసర్ చంద్రశేఖర్‌రెడ్డిలు సూచించారు. ఈ సందర్బంగా సబ్ జైలులో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన ఖైదీలకు, సత్ప్రవర్తరతో ఉన్న వారికి బహుమతులు, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మసబ్ జైలు సూపరిండెంట్ హన్మంతరావు, హెడ్ వార్డర్‌లు, వార్డర్‌లు, ఫైర్ సిబ్బంది, లీగల్ అడ్వకేట్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

ముదిగొండ,అక్టోబర్ 2, ప్రభాతవార్త :



మండలంలోని బాణాపురం గ్రామ శివారులో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారనే సమాచారంతో ముదిగొండ పోలీసులు దాడులు చేయగా ఇండికా (ఎపి 28ఎఎన్9717) కారులో అక్రమంగా తరలిస్తున్న 6క్వింటాల రేషన్ బియ్యాన్ని పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తోట నాగరాజు తెలిపారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు మృతి

టేకులపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని సులానగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సినియర్ నాయకులు గుండా లక్ష్మారెడ్డి (86) అనారోగ్యంతో ఆదివారం స్వగృహంలో మృతి చెందారు. అయన మరణ వార్త వినగానే జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, కాంగ్రెస్ నాయకులు లక్కినేని సురేందర్‌రావు, దళ్‌సింగ్,కోటేశ్వరావు, నర్సింగ్ లక్ష్మయ్య, స్థానిక సర్పంచ్ అజ్మీర బుజ్జిశివనాయక్, వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్, ఉపసర్పంచ్ ఉండేటి బసవయ్య తదితరులు బౌతికయాన్ని సందర్శించి వారి కుటుంబాని పరామర్శించారు.

## ఖైదీలు జనజీవన స్రవంతిలో కలిసి పోవాలి : న్యాయమూర్తి ముఖేష్



ఇల్లెందు, ప్రభాతవార్త :
ఖైదీలు ప్రవర్తనలో చక్కని మార్పు వచ్చి వారు జనజీవన స్రవంతిలో కలిసి పోవాలని అప్పుడే వారి కుటుంబంలో సుఖశాంతులు వెల్లి విరుస్తాయని ఇల్లెందు కోర్టు న్యాయమూర్తి ముఖేష్ జనమంచి అన్నారు. ఆదివారం గాంధీ జయంతి, ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లెందు సబ్‌జైల్‌లో ఉన్న ఖైదీలకు పండ్లు పంపిణీ చేశారు. మంచి పౌరులుగా మారినప్పుడే గాంధీజి కలలు కన్న శాంతి సౌభాగ్యాలు ప్రజలందరికీ అందుతాయని అన్నారు. అనంతరం ఖైదీలకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జైల్ సూపరిండెంట్ మల్లెల శ్రీనివాస్ మాట్లాడుతూ జనసమూహంలో ఉన్నప్పుడు ఖైదీ ప్రవర్తనతో మాకు సంబంధం లేదని, జైల్లోకి వచ్చిన తర్వాత అతనిలో మార్పు తీసుకు రావ డం, సంక్షేమం తమకు ముఖ్యమన్నారు. కార్యక్రమంలో న్యాయ వాదుల సంఘం జనరల్ సెక్రటరీ బి.రవికుమార్‌నాయక్, సీనియర్ న్యాయవాది బాలకృష్ణ, హెడ్ వార్డర్ భుజంగరాజు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా గాంధీ జయంతి

గుండాల, అక్టోబరు 2 ప్రభాతవార్త :
గాంధీ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి తసీల్‌దార్ నాగదివ్య, సిఐ కరుణాకర్ పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. శాంతి, అహింస అనే వాటిని ఆయుధంగా మలుచుకొని తెల్లదొరల పాలన నుండి విముక్తిని కలిగించడంలో కీలక పాత్ర పోషించాడని కొనియాడారు. కోట్లాది మంది ప్రజలు నాయకులు తనవెంట పోరాట ఉద్యమంలో బ్రిటీష్‌వారు మన దేశం నుండి వెళ్ళి పోయేందుకు సహాయ నిరాకరణ, ఉప్పుసత్యాగ్రహం, స్వదేశీ వంటి ఉద్యమాలు ఎన్నో చేసారని ప్రపంచ వ్యాప్తంగా మన్ననలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్ అధికారి వలి హజరత్, ఉప సర్పంచ్ మానాల ఉపేందర్, మానాల వెంకటేశ్వర్లు, మానాల నారాయణమూర్తి, గౌరిశెట్టి సత్యనారాయణ, మానాల వీరన్న, టి నాగరాజు, టి రాంబాబు, శ్రీనివాస్, వీరన్న, నాగమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# విద్యుత్‌బిల్లులో అదనపు చార్జీల బాదుడు ఆపాలి -సీపీయం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త ::

విద్యుత్ బిల్లులో అదనపు చార్జీల పేరుతో ఇష్టానుసారంగా ప్రభుత్వం ఆర్థిక భారాన్ని మోపుతుందని, ఈ ఆర్థిక భారాన్ని, అదనపు చార్జీల పేరుతో వసూళ్ళను నిలిపివేయాలని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఎడిషనల్ కంజంషన్ డిపాజిట్ (ఏసీడీ)డెవెలప్‌మెంట్ చార్జీల పేరుతో వేలాది రూపాయలు ప్రతి వినియోగదారులు నుండి ప్రభుత్వం వసూలు చేస్తుందని, ఈ రకమైన ఆర్థిక భారాలను సామాన్య, మధ్యతరగతి ప్రజానీకంపై మోపటాన్ని సీపీయం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఈ బిల్లులో అదనపు చార్జీల వసూళ్ళను నిలిపివేయాలని, లేదంటే వినియోగదారులను సమీకరించి పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. అటవీ హక్కుల గుర్తింపు చట్టాన్ని నీరుగార్చి, ఎఫ్ఆర్‌సీ కమిటీలను (ఫారెస్టు రైట్స్ కమిటీలను) నిర్వీర్యం చేసి ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నేతల కనుసన్నల్లో పోడు భూములకు హక్కుదారులను గుర్తించే పద్ధతిని ప్రభుత్వం విరమించుకోవాలని సీపీయం డిమాండ్ చేసింది. చట్టప్రకారం ఎన్నికైన ఎఫ్ఆర్‌సీ కమిటీలను కాదని, అధికార ఫారెస్టు శాఖ పోలీసులను ప్రయోగించి పోడు సాగుదారులను భయభ్రాంతులకు, బెదిరింపులకు, వేధింపులకు గురి చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వానికి




పోడు సాగుదారులకు హక్కు పత్రాలు ఇవ్వాలని, చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికే ఎఫ్ఆర్‌సీ కమిటీలు ఆమోదించిన, ప్రభుత్వానికి సిఫార్సు చేసిన ధరఖాస్తులన్నిటిని ఆమోదించి మక్కు పత్రాల పంపిణీకి రూట్ మ్యాప్‌ను ప్రకటించాలని సీపీయం డిమాండ్ చేసింది. పోలవరం ప్రాజెక్టు ముంపుపైన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన భద్రాచలం పట్టణానికి రామాలయానికి జరిగే నష్టంపై కేంద్ర బిజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని సీపీయం డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెకున టముంపు విషయంలో కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలని, భద్రాచలం ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. పోలవరం బ్యాక్ బాటర్ వలన భద్రాచలానికి ముంపు ఉన్నందు వలన ఒక్క నిర్వాసిత ప్రజలు ఆర్అండ్ ఆర్ ప్యాకేజీని అమలు చేయాలని సీపీయం డిమాండ్ చేసింది. సమస్యల పరిష్కారం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కప్పదాటు వైఖరిని ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు. నిర్వాసితుల తరుపున పోడు సాగుదారుల హక్కుపత్రాల కోసం సీపీయం నిర్వహించే పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యం.బీ.నర్సా రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మాచారి, కారం పుల్లయ్య, ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దబ్బకట్ల లక్ష్మయ్య, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, నాయకులు కుమ్మరి శ్రీను, కొర్సా చిలకమ్మ, మర్మం చంద్రయ్య, కొప్పుల రఘుపతి, సున్నం గంగా, కారం నరేష్, మచ్చా రామారావు, వెంకట రామారావు, నకిరికంటి నాగరాజు, కట్ల నరసింహాచారి, బందెల చంటి, దామోదర్, కృష్ణభాబు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నఅరుణాచలంలో సరస్వతిదేవీగా అమ్మవారు దర్శనం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని నర్సాపురంగ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగక్షేత్రం చిన్నఅరుణాచలంలో దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు ఆదివారం సరస్వతి దేవీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో పుస్తకపూజ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థిణి, విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులను అందజేశారు. విజయదశమి రోజున రూ.1,0008 పసుపుకొమ్ములతో అమ్మవారికి అలంకరణ జరుగుతుందని భక్తులు విజయదశమి రోజున అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని శివనాగస్వామి తెలిపారు.

## నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సీతమ్మల జ్ఞాపకార్థంగా వెలగపూడి సత్యవాణి, రాధాకృష్ణ దంపతులు గోశాల నిమిత్తం రూ.5లక్షలు, అన్నదానం నిమిత్తం లక్షరూపాయలు, మొత్తం రూ.6లక్షల విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన వేదపండితులు అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## బ్రిలియంట్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

సారపాక ప్రభాతవార్త :



స్థానిక సారపాక బ్రిలియంట్ హై స్కూల్, జూనియర్ కాలేజ్ నందు గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ బిఎన్ఆర్ మహాత్ముడి చిత్రపటానికి పూల మాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నా జీవతమే నా సందేశం అని చాటి చెప్పిన మహానీయుడు గాంధీజీ అహింసా మార్గంలోనే బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన వ్యక్తి గాంధీ, ఆయన నమ్మిన సిద్ధాంతం నడిపిన ఉద్మమాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తికి స్వాతంత్ర్యం రాక ముందు ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. అమినా వాటన్నిటినీ అధిగమించి ఓ వ్యక్తి నుండి మహా శక్తిలా మారి బ్రిటీష్ వారు మన దేశం నుండి వెళ్లిపోయేందుకు సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, స్వదేవీ వంటీ ఉద్యమాలు చేసి భారత దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని అందించిన మహానీయుడని, ఆయన ఎంచుకున్న అహింసా మార్గం యావత్ ప్రపంచాలన్నింటికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మిస్సెస్ స్వర్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఐశ్వర్యలక్ష్మీ అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీలక్ష్మీతాయారమ్మవారు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో గల శ్రీలక్ష్మీతాయారమ్మవారు శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాల ఏడవరోజు సందర్భంగా ఆదివారం శ్రీసరస్వతిదేవీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీసరస్వతి అలంకారంలో ఉన్న శ్రీలక్ష్మీతాయారమ్మవారిని దర్శించుకునేందుకు అధికసంఖ్యలో భక్తులు విచ్చేసారు. అర్చకస్వాములు అక్టోబర్ 5వ తేదీన జరిగే విజయదశమి సందర్భంగా శమీ పూజ, ఆయుధపూజ, శ్రీరామలీలా మహోత్సవాల కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీసరస్వతిదేవీ రూపంలో ఉన్న శ్రీలక్ష్మీతాయారమ్మ ముందు అనేకమంది మహిళలు పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు. శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చిత్రకూట మండలంలో శ్రీరామాయణ పారాయణ మహోత్సవ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మండల నాయకులతో కలిసి నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ బిబ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమణి మహాత్ముని విగ్రహానికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. శాంతి మంత్రంతో ఉప్పు సత్యాగ్రహం చేసి భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన మహనీయులు మహాత్మా గాందీ అని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చల్లా వెంకటనారాయణ, బూర్గంపహాడ్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మంద నాగరాజు, మైనార్టీ సెల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్కె.యాకుబ్ పాషా, సీనియర్ నాయకులు బెల్లంకొండ వాసుదేవరావు, మండల నాయకులు భాగి వెంకటరావు, యారం నాగిరెడ్డి, ఎండి వాజిద్, పాసిగంటి నాగ మురళి, పోలికొండ ప్రభాకర్, కువ్వారపు వెంకటేష్, ఎస్టి సెల్ నాయకుడు నుపా సురేష్, లక్ష్మణరావు, ఎడంకంటి శ్రీనివాస్ రెడ్డి, మేడం వెంకటరెడ్డి, మండల మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ మైపా మణి, మహిళా నాయకురాలు ఆవుల వెంకట రవనమ్మ, పాల్గొన్నారు.

## పోస్టుమాస్టర్ నాగేశ్వరరావు సేవలు మరువలేనివి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

రోటరి క్లబ్ ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ పొందిన పోస్ట్ మాస్టర్ నాగేశ్వరరావును తెలంగాణ టూరిజం హోటల్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 40 సంవత్సరాలుగా ఆయన చేసిన సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు వసంతరావు, జిల్లా గవర్నర్ ఎలక్ట్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి, కార్యదర్శి రమేష్; పుసుపులేటి శ్రీనివాస్, యశోదా రాంబాబు, మధు, రాజారెడ్డి, రఫి, సుధాకర్ రెడ్డి, బాలాజీ, సానికొమ్ము శ్శంకర్ రెడ్డి, బ్రహ్మరెడ్డి, వేణు, రామరాజు, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేసిన జడ్పిటిసి శ్రీలత

సారపాక ప్రభాతవార్త:



విజయదశమి, బతుకమ్మ పండుగ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక మేజర్ గ్రామపంచాయతీ బసప్ప క్యాంపు నందు శనివారం సాయంత్రం ముగ్గుల పోటీలు మహిళలకు నిర్వహించారు. పి.వాణి మొదటి బహుమతి, పి.దివ్య రెండవ బహుమతి, బి.రేణుక మూడో బహుమతి, డి.దివ్య నాలుగో బహుమతి కన్సోలేశన్ బహుమతులు బూర్గంపహాడ్ జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, ఐటీసీ యూనియన్ నాయకులు సానికొమ్ము శంకర్ రెడ్డి వారి బృందం, బసప్ప శాంతి విజేతలకు బహుమతులు అందజేశారు. మండపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## మదర్‌థెరిస్సా కళాశాల విద్యార్థుల ప్రభంజనం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన బీఈడీ మొదటిసంవత్సర ఫస్ట్‌సెమిష్టర్ పరీక్షా ఫలితాలలో స్థానిక మదర్‌థెరిస్సా బీఈడీ కళాశాల భద్రాచలం విద్యార్థులు అత్యధిక మార్కులు సాదించారు. మొదటిసంవత్సరంలో 47 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. డిస్టింక్షన్‌లో 05, ప్రథమశ్రేణిలో 37, ద్వితీయ శ్రేణిలో 05 ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను కరస్పాడెంట్ తోటమళ్ళ ప్రభాకర్, డైరెక్టర్ తోటమళ్ళ వెంకటరమణలు అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఆనందోత్సవాల నడుమ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



*మధిర, అక్టోబర్ 2, ప్రభాతవార్త :*

మధిర పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (సీపీఎస్) నందు ఆదివారం 1996-2001 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆనందోత్సావాల నడుమ ఘనంగా నిర్వహించారు. సుదీర్ఘకాలం తర్వాత కలిసిన స్నేహితులు ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకఉంటూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల్లో విద్యార్థులుగా ఆనాటి మధుర జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఆనందంగా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా మిత్రులు సమిష్టిగా మాట్లాడుతూ.... భవిష్యత్తులో సీపీఎస్ బాలనయ మిత్రులు పేరుతో పలు సేవా కార్యక్రమాల నిర్వహిస్తామని తెలిపారు. ఆనాటి ఉపాధ్యాయులను సన్మాన కార్యక్రమంతో పాటు సీపీఎస్ స్కూల్‌లో 10వ తరగతి చదివే విద్యార్థులకు తమ వంతుగా సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కేవీఆర్, వరప్రసాద్, అనిల్, నాగరాజు, గోపాల్, మధు, యాకోబ్, రవీందర్,హరిలాల్, హామీద్, రామకృష్ణ, శ్రీకాంత్, బీవీఆర్ తదితరులు పాల్గొన్నారు.

# మధిర టీడీపీ ఆద్వర్యంలో గాంధీజీ జయంతి వేడుకలు



*మధిర, అక్టోబర్ 2, ప్రభాతవార్త :*

మధిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గాంధీజీ 153వ, లాల్ బహుదూర్ శాస్త్రి 118వ జయంతిని ఆదివారం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాద్యక్షులు డా॥ వాసిరెడినడ రామనాథం వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారు అందించిన సేవలను కొనియాడారు. వ్యాపారం పేరుతో భారతదేశం వచ్చిన బ్రిటీష్ వారు వారి ప్రభుత్వాన్ని ఏర్పరచారని, అట్టి వారి 200 సంవత్సరాల ప్రభుత్వాన్ని గాంధీజీ సత్యం, అహింస, సత్యాగ్రహంలను ఆయుధాలుగా చేసుకుని పోరాటానికి నాయకత్వం వహించి గద్దె దించారన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. తన సమకాలీన సమస్యలైన అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. చివరి వరకు హిందూ, ముస్లీంల ఐక్యత కోసం పోరాడారన్నారు. ఆ నేపథ్యంలోనే గాంధీజీ హత్య గావింపబడ్డారని రామనాథం అన్నారు. గాంధీజీ ఆశయాల మార్గంలోనే అన్న ఎన్టీఆర్, చంద్రబాబు ప్రజలకు సుపరిపాలన అందించారన్నారు. జనాభాలో సగ భాగమున్న మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని, ప్రజలే దేవుళ్ళు , సమాజమే దేవాలయం అని, కుల, మత, వర్గ, విబేదాలకు తావివ్వని పరిపాలన అందించి బడగు, బలహీన వర్గాల వారికి రిజర్వేషన్‌లు పెంచారని, అలాంటి మహానీయులు స్వర్గీయ ఎన్టీఆర్ జయంతిని, వర్ధంతిని కూడా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలని, కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్‌కు భారతరత్న బిరుదును ప్రదానం చేయాలని రామనాథం కోరారు. గాంధీజీ ఆశయాలకు ఆయన పాటించిన విలువలకు పాలకులు తిలోదకాలిచ్చారని, ప్రజాస్వామ్య స్థానే నియంతృత్వ పాలనకు తెరలేపారని రామనాథం అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం కొట్టుకోవడం దుర్భాషలాడుకోవటంతో గాంధీజీ కన్న కలలను కల్లలు చేశారన్నారు. ప్రజలు వీరికి గుణపాఠం చెప్పే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. టీడీపీ గాంధీజీ ఆశయాలనే శిరోధార్యంగా భావిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చేకూరి శేఖర్‌బాబు, పట్టణ అద్యక్షుడు మల్లాది హన్మంతరావు, పార్లమెంటరీ కమిటీ ఉపాద్యక్షులు వంగాల రామకోటి, 1వ వార్డు కౌన్సిలర్ పగిడిపల్లి విజయమ్మ, ఐటీడీపీ అద్యక్షులు అనుమోలు సతీష్, చట్టు వెంకటేశ్వర్లు, గడ్డం మల్లికార్జున్, రామ్మోహన్ రావు, రత్నకుమారి, వరమ్మ, కాశీరావు, రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆద్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

*మధిర, అక్టోబర్ 2, ప్రభాతవార్త :*

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో వేడుకలు ఆదివారం నిర్వహించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం కేశవ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. .దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో మహాత్ముడు నిర్వహించిన అహింస ఉద్యమ బాట ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. ఈ సందర్భంలోనే ఆయన విశ్వం మొత్తానికి ఆదర్శంగా నిలిచారు. నా జీవితమే నా సందేశం అని చాటిన మహానీయుడు గాంధీజీ అన్నారు. భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింసమార్గం భారతీయులకే కాదు, యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో దారా బాలరాజు, మున్సిపాలిటీ కౌన్సిలర్‌లు కోనాధని కుమార్,మునుగోటి వెంకటేశ్వరరావు, తూమాటి నవీన్‌రెడ్డి, కరాననటి రామారావు,బొమ్మకంటి హరిబాబు, పారుపల్లి విజయ, చిలువేరు బుచ్చి రామయ్య, బోడేపూడి గోపి, షేక్ జహంగీర్, బిట్ర ఉద్దండయ్యా, తలుపుల వెంకటేశ్వర్లు, మాగం ప్రసాద్, ఆదిమూలం శ్రీనివాసరావు, మోదుగు బాబు, బండారి నర్సింహారావు, నూరు మోహమ్మద్, గద్దల విజయ్,మైలవరపు చక్రి, తదితరులు పాల్గొన్నారు.

## బత్తినేని చారిట్రబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం



*బోనకల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త :*

బత్తినేని చారిట్రబుల్ ట్రస్ట్ వైద్య సేవలు అభినందనీయమని ఎస్సై టి కవిత ఆదివారం పేర్కొన్నారు. ఇక్కడ మేఘశ్రీ హాస్పిటల్ నందు ప్రతి నెల మొదటి ఆదివారం తూము ప్రకాష్‌రావు జ్ఞాపకార్థం బత్తినేని చారిట్రబుల్ ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహించే బీపీ, షుగర్, కంటి, దంత ప్రత్యేక మెగా క్యాంపును ఆమె ప్రారంభించారు. పేదల ప్రజల అభ్యున్నతి కోసం, అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి పేరుతో క్యాంపు నిర్వహించడం అభినందనీయ మన్నారు. బత్తినేని చారిట్రబుల్ ట్రస్ట్ గత రెండు సంవత్సరాలుగా రూ. 100కే బీపీ, షుగర్ మందులను అందజేస్తూ క్యాంప్‌లను నిర్వహిస్తూ పేదల మన్ననలను పొందుతుందన్నారు. ఈ క్యాంపు విశేషతను గ్రామాల్లో తీసుకెళ్ళి మండలం లోని ప్రతి ఒక్కరు సద్వినియోగించుకున్నప్పుడే క్యాంపుకు సార్ధకత కలుగుతుందన్నారు. ప్రతి నెల క్రమం తప్పకుండా క్యాంపును నిర్వహించే మేఘశ్రీ హాస్పిటల్ వైద్యులను, సిబ్బందిని ఆమె అభినందించారు. ఈ క్యాంపులో మేఘశ్రీ హాస్పిటల్ ప్రముఖ జనరల్ వైదునయలు టీ వపన్‌కుమార్, ఎల్ గంగాధర్‌గుప్తా, దంత వైద్య నిపుణులుఎస్ ఉదయ్‌కిరణ్, సీనియర్ ఆర్థో పిజియోథెరపిస్ట్ బుంగ శిరీషలు వైద్య సేవలు అందించారు. ట్రస్ట్ సభ్యులు, హాస్పటల్ వైద్యులు, క్యాంపు నిర్వహకులు, సీపీఐ శ్రేణులు ఎస్సై కవితను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బత్తినేనిచారిట్రబుల్ ట్రస్ట్ సభ్యులు తూము రోషన్‌కుమార్, సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, ఆర్ఎంపీడబ్ల్యుఎటీఎస్ జిల్లా అద్యక్షులు బొమ్మినేని కొండలరావు, వైఎస్ ఎంపీపీ గుగులోత్ రమేష్, గార్లపాడు ఎంపీటీసీ ముక్కపాటి అప్పారావు, క్యాంపు నిర్వాహకులు ఆకెన పవన్, సాధనపల్లి అమర్నాథ్, యంగల గిరి, కళ్యాణపు భవాని తదితరులు పాల్గొన్నారు.

## చొప్పకట్లపాలెంలో మహా అన్నదానం

*బోనకల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త :*



చొప్పకట్లపాలెం గ్రామంలో దేవీ నవరాత్రులు పురస్కరించుకొని ఆంజనేయస్వామి ఆలయంలో దుర్గామాత వద్ద మహా అన్నదానం ఆదివారం నిర్వహించారు. అన్నదానాన్ని ఏఎస్ఆర్ రియల్ ఎస్టేట్ ఎండి ఆవుల సైదేశ్వరరావు ప్రారంభించారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నంబూరు నర్సింహారావు, కుర్ర పాపారావు, కమిటీ సభునయలు బోయినపల్లి ముఖేష్, బాలు, విజయ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.




## భక్తులకు అన్న వితరణ



*మధిర, అక్టోబర్ 2, ప్రభాతవార్త :*

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మధిర పట్టణంలోని లరాక్ బజార్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద ఆదివారం అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశభక్త యువజన సంఘం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించబడుతునన దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చేపట్టిన అన్నదానం కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక రాణి, 18వ వార్డు కౌన్సిలర్ అరిగే రజినిలు సంయుక్తంగా ప్రారంభించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. యువజన సంఘం ఆద్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుండడం జరుగుతుందని సద్దులు బతుకమ్మతో పాటు విజయదశమి నాడు శమీ పూజ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని భక్తులు ఈ కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు పేర్కొన్నారు.

## తెరాస ఆద్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



*మధిర, అక్టోబర్ 2, ప్రభాతవార్త :*

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఆదివారం తెరాస పార్టీ ఆద్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మహాత్మాగాందీ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్ముని పాత్రను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మధిర టీఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు కనుమూరి వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చిత్తారు నాగేశ్వరరావు, పెసా అద్యక్షులు బిక్కి కృష్ణప్రసాద్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వైవి అప్పారావు, పట్టణ మహిళా అద్యక్షురాలు ఎం మల్లేశ్వరి, భోగ్యం ఇందిర, బీవీఆర్, జీవీ రెడ్డి, అల్లా నాగబాబు, గద్దల రాజా, ఎస్‌కె ఖాదర్, వై రమేష్, పరిష శ్రీను, తాళ్ళూరి హరీష్‌బాబు, కె రాంబాబు, ముఖ్య నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

## దళిత బందు పథకం వర్తింపజేయాలి



*బోనకల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త :*

సమాజంలో కుల వివక్షతను నిర్మూలించడమే కేవీపీఎస్ లక్ష్యమని కేవీపీఎస్ మండల కార్యదర్శి గార్లపాటి రమేష్ ఆదివారం పేర్కొన్నారు. బోనకల్‌లో కేవీపీఎస్ 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలో ఉన్న దళితులకు దళితబందు పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. దళితులపై చిన్నచూపు చూస్తూ అనేక దౌర్జన్యంగా, దాడులు చేస్తూ పలు రకాలుగా హింసిసూనత వివక్షతకు గురి అవుతున్నారన్నారు. ఎటువంటి వివక్షత లేకుండా మనుషులంతా సమాన మనే భావంతో ప్రతి ఒక్కరు మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అద్యక్షులు మంద సత్యానందం, ఏసుపోగు బాబు, ఇరుగు రమేష్, బంక శ్రీను, కర్లకుంట నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా గాంధీజయంతి

*చంద్రుగొండ, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:*



మండలంలో ఆదివారం గాంధీజయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, పంచాయతీ కార్యాలయలో అధికారులు, ప్రజా ప్రతినిధులు జరుపుకున్నారు. అదే విధంగా చంద్రుగొండ బస్టాండ్ సెంటర్‌లోని గ్రాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.

## వెంకటేశ్వరకాలనీ పంచాయతీలో గాంధీ జయంతి

*చుంచుపల్లి, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:*



మండలంలోని శ్రీ వెంకటేశ్వర కాలనీ పంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ రతన్‌నాయక్ పాల్గొని గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ ఆరీఫ్‌ఖాన్, ముక్తి సరస్వతి, సెక్రటరీ అరుణ, బిల్ కలెక్టర్, పంపు ఆపరేటర్, పంచాయతీ లైన్‌మెన్‌శివ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కృష్ణయ్యకు ఘన సన్మానం

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:*

స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని ప్రకృతి ఆశ్రమంలో డాక్టర్ బి.కృష్ణయ్య పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ప్రకృతి ఆశ్రమంలో కృష్ణయ్యకు శాలువ కప్పి సన్మానించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా, అధ్యాపకులుగా, ప్రకృతి ప్రేమికులుగా, నిరంతర ఉపాధ్యాయుడిగా ఉంటూ రోజు ఒక కళాశాలలో విద్యార్థులకు ఉచితంగా విద్య, నడవడిక, ఆరోగ్య సమస్యలు, ఎకనామిక్స్‌లో మెళకువలు క్లాసుల ద్వారా బోధిస్తూ ఎందరికో ఆదర్శవంతంగా జీవిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మొక్కల రాజశేఖర్, ప్రసన్నకుమార్, సుగుణారావు, మొక్కల వెంకటయ్య, దస్తగిరి, ప్రసాద్, బాలు, కమలారాణి, ముస్తఫా, లెక్చరర్ వెంకట్, ఏసుపాదం, కోటన్న, దయాసాగర్, శంకర్, పరశురాములు, రాజేష్, చంద్రమౌళి, నాగరాజులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీజీ, శాస్త్రీల జయంతి



*పాల్వంచ, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:*

మహాత్మాగాంధీని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీజి, లాల్‌బహదూర్ శాస్త్రీల జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ పాల్గొని దేశ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్ది కిషోర్, ఐఎన్‌టీయూసీ నాయకులు జలీల్, మైనార్టీ అధ్యక్షుడు చాంద్‌పాషా, కొండం వెంకన్న గౌడ్, వీరయ్య చౌదరి, రాంనాయక్, చంద్రగిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంఘాల ఆధ్వర్యంలో సంబురాలు

*కొత్తగూడెం మున్సిపాలిటీ, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:*



తెలంగాణలో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ప్రకటించడంతో విద్య, ఉద్యోగ అవకాశాలు మెరుగుడపతాయని గిరిజన ఉద్యోగ సంఘాల నాయకులు అన్నారు. గిరిజనులకు పది శాతం రిజర్వేషన్ కల్పిస్తూ సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేయడంతో ఆదివారం కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో గిరిజన సంఘాలు, బంజారా ఉద్యోగ సంఘాల నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ధర్మా నాయక్, జుంకీలాల్, మోతీలాల్, రాజేష్, రమేష్, లాలు నాయక్, భోజ్యా నాయక్, ఆమరుతి రత్నాకర్, భిక్కు, రమేష్, మంగీలాల్, శివనాయక్‌లు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో మహాత్మునికి ఘన నివాళి

*పాల్వంచ, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:*



పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో గాంధీజయంతిని నిర్వహించారు. రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు. టీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బత్తుల మధుచంద్, డాక్టర్ సోమరాజు, అనూష పెండ్యాల, డాక్టర్ తన్మయిలు వీటిని అందించారు. జూపెల్లి దుర్గాప్రసాద్, కంచర్ల రామారావు, గూని యశ్వంత్, మండిగ రమేష్, బట్ట సాగర్, దాసరి తేజ, గుడపాటి ప్రవీణ్, కాకటి శేషు, బలుగురి మనోజ్‌కుమార్, కుశంగుల వంశీ, బండ్ల నీరజ్‌లు పాల్గొన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:*



భారతీయ జనతాపార్టీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు పైడిపాటి రవీందర్ జన్మదిన వేడుకలను పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ పాల్గొని ఆయనకు స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలోత్ గాందీ, సంపత్, తండా సతీష్, కిరణ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి అన్నపూర్ణ మృతికి సంతాపం

*పాల్వంచ, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:*

పాల్వంచ మున్సిపాలిటీలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా వన్‌వర్డ్‌లో పనిచేస్తున్న పడాల అన్నపూర్ణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆదివారం పాల్వంచ మున్సిపాలిటీ పరిదిలోని ఆమె నివాసంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆమె మృతదేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట కమిషనర్ శ్రీకాంత్, డీఈ మురళి, ఏఈ రాజేష్, మేనేజర్ ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు, అకౌంటెంట్ సతీష్, సిబ్బంది బొందిల రాంబాబు, రాంమూర్తి, రావా రవి, సిరాజ్, విజయలక్ష్మి, రాజేశ్వరి, దుర్గ, శారద, జానీ పాల్గొన్నారు.



## ఘనంగా గాంధీ జయంతి

*పాల్వంచ, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:*

మహాత్మా గాంధీజి 153వ జయంతిని వాసవీ క్లబ్, వనితా క్లబ్, ఆర్యవైశ్య సంఘం, వర్తక సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. నిరుపేదవిద్యార్థులకు గాంధీజి విగ్రహం వద్ద నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. అదే విధంగా లాల్‌బహుదూర్ శాస్త్రీ జయంతిని కూడా నిర్వహించారు. ఆయన విగ్రహానికి కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో పాలు, పండ్లు, బ్రెడ్ అందించారు. డాక్టర్ సోమరాజు దొర, డాక్టర్ పెండ్యాల అనూషలక్ష్మి, గోపినందన్, డాక్టర్ తన్మయల సమక్షంలో పేషెంట్లకు వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, పెండ్యాల రోజాలక్ష్మి, తాటికొండ సురేష్, సింధు, జూలూరు మల్లేష్, గూడెపు శ్రీనివాస్, ఉమాశంకర్, ఆడెపు నాగరాజు, చావా సంతోష్, బాపూజీనగర్ యూ్ జూపల్లి దుర్గాప్రసాద్, వంకధార ఇందిర, జూలూరి మణి, రేపాక పద్మజ, దారా నరసింహారావు, ప్రసాద్, రాయపూడి విశ్వంబరి, కొప్పరపు వీరబాబు, శ్యాంసుందర్, నాంపల్లి వేణులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్‌లో జాతిపిత జయంతి వేడుకలు



కొత్తగూడెం, అక్టోబర్ 2 - ప్రభాతవార్త: కలెక్టరేట్‌లో జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు పాల్గొని గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రపంచానికి అహింసా సిద్ధాంతాన్ని చాటిచెప్పిన మహనీయుడు గాంధీజి అని అన్నారు. దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలని చెప్పారని అన్నారు. గ్రామాల అభివృద్ధితోనే దేశ ప్రగతి సాధిస్తుందని చెప్పారన్నారు. అనంతరం సూపర్‌బజార్ సెంటర్‌లో ఉన్న వమాత్మాగాంధీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో గన్యా, తహసీల్దార్ రామకృష్ణ, రాజేంద్ర ప్రసాద్, కలెక్టరేట్ సిబ్బంది కృష్ణప్రసాద్, విక్రం, నవీన్, నజీర్, ఆలీం, నరసింహారావు, రాంరవి, ఎలక్షన్ సెల్ నవీన్‌లు పాల్గొన్నారు.




## గ్రంథాలయంలో గాంధీజి జయంతి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం కేంద్ర గ్రంథాలయంలో మహాత్మా గాంధీజి జయంతిని ఆదివారం నిర్వహించారు. గ్రంథ పాలకురాలు మణిమృదుల పాల్గొని గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రంథాలయం సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛభారత్

జూలూరుపాడు, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:



మండల కేంద్రమైన జూలూరుపాడు గ్రామంలోని మూడో వార్డులో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ పాల్గొని మహాత్మాగాంధీకి, లాల్‌బహదూర్‌శాస్త్రీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్‌లు 21 మంది లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి రమేష్, సిరిపురపు ప్రసాద్, మాదినేని సతీష్, చిలుకూరి నాగమణి, జేష్ట నరేష్, దర్శనాల కృష్ణ, సిరిపురపు పుల్లారావు, వందనపు సుబ్బు, కృష్ణలు పాల్గొన్నారు.

## సీపీఐ ఆధ్వర్యంలో గాంధీజయంతి

కొత్తగూడెం, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:



గాంధీజి కలలు కన్న విద్వేశాలు లేని శాంతి సమాజ నిర్మాణం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో ఉత్సవాలను నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో :హీం, నూనావతన గోవిందు, నర్సింహా మూర్తి, కారం రమేష్, బాజోజు రవి, ఖయ్యూం, మోతె కృష్ణ, శ్రీకాంత్, రవి, పాషా, సోను, విజయకాంత్, గిరిప్రసాద్, వెంకట్, నాగరాజులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌డే

కొత్తగూడెం, అక్టోబర్ 2 - ప్రభాతవార్త: ఈ నెల 3వ తేదీ సోమవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి నిర్వహించనున్నట్లు డీఆర్‌వో అశోక్‌చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. అన్నిశాఖల జిల్లా అధికారులు హాజరుకావాలని, ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంవాన్ని లిఖిత పూర్వకంగా అందజేయాలని ఆయన సూచించారు.

## టీఆర్ఎస్ ఆధ్వర్యంలో గాంధీజయంతి

జూలూరుపాడు, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:



జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చౌడం నరసింహారావు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుల, మత విచక్షణ లేని సమ సమాజ స్థాపన కోసం గాంధీజి కృషి చేశారని, ఆయన అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరూ నడుచుకోవాలని అన్నారు. ఎంపీపీ లావుడ్యా సోనీ, ఎల్లంకి సత్యనారాయణ, యదళ్లపల్లి వీరభద్రం, నున్న రంగారావు, రామిశెట్టి రాంబాబు, ఎంపీటీసీలు దుద్దుకూరు మధుసూధన్‌రావు, పొన్నెకంటి సతీష్‌కుమార్, రామకృష్ణ, జోగారావు, నాగరాజులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాందీజయంతి

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం సూపర్‌బజార్ త్రీటౌన్ సెంటర్‌లోని గాందీజి విగ్రహానికి టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, సకినాల వెంకటేశ్వరరావు, నాగేందర్, వల్లపు వెంకటేశ్వర్లు, జలీల్, జెరినా, చంద్రకళ, కొప్పుల రమేష్, రాజా, వేలేటి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, గడ్డిగుట్ట నరేష్, పంచాల నాగభూషణం, జక్కుల శ్రీనివాస్, చంద్రగిరి సత్యనారాయణ, బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

## రామాంజనేయకాలనీలో గాంధీ జయంతి

చుంచుపల్లి, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:



మండలంలోని రామాంజనేయకాలనీ పంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉప సర్పంచ్ పల్లపు దుర్గేష్, మండల కో ఆప్షన్ మెంబర్ ఆరీఫ్‌ఖాన్, గ్రామ సెక్రటరీ ఇంద్ర, ఎంపీటీసీ ముక్తి సరస్వతి, సూపర్‌బజార్ షరీఫ్, బిల్ కలెక్టర్ పిచ్చయ్య, టెక్నీషియన్ శివ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మైనార్టీ ఉపకార వేతనాల గడువు తేదీ పొడిగింపు

కొత్తగూడెం, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:




కేంద్ర మైనార్టీ మంత్రిత్వ శాఖ 2022-23 విద్యా సంవత్సరానికి గాను మైనార్టీ విద్యార్థుల కోసం అందిస్తున్న ప్రీ మెట్రిక్, బేగం హజరత్ మహాల్ ఉపకార వేతనాలకు ధరఖాస్తులు చేసుకునేందుకు గడువు తేదీని ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 1 నుంచి 10వ తేదీ వరకు చదువుతున్న విద్యార్థులు ప్రీ మెట్రిక్ అదేవిధంగా 9,10 తరగతులు, ఇంటర్ చదువుతున్న బాలికలు బేగం హారజత్ మహాల్ ఉపకార వేతనాలకు ధరఖాస్తులు చేసుకోవాలని, మరింత సమాచారం కోసం 8520860785 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## జెడ్పీ కార్యాలయంలో గాంధీ జయంతి

కొత్తగూడెం, అక్టోబర్ 2 - ప్రభాతవార్త: ప్రపంచ దేశాలు గాంధీజి మార్గాన్ని అనుసరించాలని జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. జెడ్పీ కార్యాలయంలో గాంధీ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాదావత్ శాంతి, పీఆర్ ఈఈ సుధాకర్, ఎంపీటీసీలు కూసన వీరభద్రం, ఆరీఫ్, ఉర్దూఘర్ డైరెక్టర్ ఖయ్యూం, ఎంపీడీవో రమేస్, ఎంపీవో సత్యనారాయణ, దిడ్డి రామన్, జెడ్పీ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.




## మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతి

చుంచుపల్లి, అక్టోబర్ 2 - ప్రభాతవార్త: మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మహాత్మాగాంధీ జయంతిని నిర్వహించారు. ఎంపీపీ బాదావత్ శాంతి, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావులు పాల్గొని గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, ఎంపీటీసీ కూసన వీరభద్రం, ఎంపీవో సత్యనారాయణ, కో ఆప్షన్ మెంబర్ ఆరీఫ్‌ఖాన్, ఖయ్యూం భాయ్, రామన్, సీనియర్ అసిస్టెంట్ రఫీ, అంబిక, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# పొంచి ఉన్న ప్రమాదం



**- పట్టించుకోని పంచాయతీ**

**సిబ్బంది**

**చంద్రుగొండ, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:** చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామ పంచాయతీ రెండో వార్డులో విద్యుత్ ప్రమాదకరంగా పిల్లలకు అందే ఎత్తులోనే కొన్ని నెలల బట్టి ఉన్నా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆదివారం అటుగా వెళ్లిన వార్తా విలేఖరి కంటపడటంతో ఇదేమిటని గ్రామస్తులు ప్రశ్నించగా... ఇక్కడ ప్రమాదకరంగా ఉంది.. అంటూ మేము ఎన్నిసార్లు అధికారులకు పంచాయతీ పాలకవర్గానికి మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడే ఇల్లులు సాయంత్రం సమయంలో ఆటలాడుకుంటూ ఉంటారని, ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు. 2014 సంవత్సరంలో నామ నాగేశ్వరరావు ఎన్నికల ముందు గ్రామస్తుల నీటి సౌకర్యం సరిగా లేదని, కోరిక మేరకు డైరెక్టు పంపిన ద్వారా నీటి సౌకర్యం కల్పించే విధంగా బోరు వేయడం. అందుకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చిన అధికారులు భూమికి రెండు అడుగు ఎత్తులోనే అమర్చడంతో అది కూడా విద్యుత్ బాక్సు మరమ్మతులు గురి అయి వైర్లు సైతం బయటే దర్శనమిస్తున్నాయి. ఈ డైరెక్టర్ పంపింగ్ ద్వారా సుమారు 60 ఇండ్లకు పైగా నీరు సరఫరా అవుతుంది. అలాంటిది రోజు మోటార్‌నడుస్తూనే ఉంటుంది. నిత్యం విద్యుత్ సరఫరా అవుతూనే ఉంటుంది. పిల్లలు, పెద్దలు, పశువులు సైతం ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు గ్రామసభలలో సంబంధిత పంచాయతీ సర్పంచ్కు, సెక్రటరీకి సమస్యను విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా పంచాయతీ పాలకవర్గం కళ్ల తెరిచి మరమ్మతులు గురైనా మోటార్ బాక్సు‌ను ఎత్తులో అమర్చి మనుషుల ప్రాణాలను రక్షించాలని గ్రామస్తులు తెలిపారు.

**- ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు: వార్డు మెంబర్ నాగరాజు**



రెండో వార్డులో డైరెక్టు పంపింగ్ మోటార్ వద్ద విద్యుత్ బాక్సు మరమ్మతులు గురై 24 గంటలు విద్యుత్ సరఫరా అవుతుంది. పిల్లలు, పెద్దలు అందరూ వస్తూ పోతుంటారు. ప్రమాదం జరిగిందని విద్యుత్ బాక్సు వైర్లతో పాటు బాక్సు‌ను పిల్లలకు అందకుండా ఎత్తులో అమర్చాలని పంచాయతీ సర్పంచ్, సెక్రటరీకి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని నాగరాజు తెలిపారు. గతంలో కూడా ఈ మోటార్ పక్కనే పైప్‌లైన్ పగిలి వృదాగా నీళ్ల పోతున్న ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోవడం జరిగిందన్నారు. కొన్ని నెలల తర్వాత చెప్పినా పట్టించుకోకపువడం జరిగిందన్నారు. ఊరిలో రెండు మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులు ఉన్న ఆ నీరు సరిగా మాకు రావు అంటూ తెలిపారు. దాదాపు 70 కుటుంబాలు ఈ డైరెక్టర్ పంపు ద్వారా వచ్చే నీటిని వాడుకుంటారు అన్నారు. ఇంతమందికి ఉపయోగపడుతున్న ఈ మోటార్ వద్ద విద్యుత్ సమస్య పరిష్కరించాలని వార్డు మెంబర్ నేను చెప్పినా స్పందించడం లేదని నాగరాజు తెలిపారు. ప్రమాదం జరగకముందే ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

## ఘనంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మం గళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## సరస్వతి దేవీ రూపంలో అమ్మవారి దర్శనం

**-విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని మూల నక్షత్రం సందర్భంగా శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుమ్ముగూడెం గ్రామంలోని శ్రీఆత్మా రామచంద్రస్వామి వారి ఆలయం నందు అమ్మవారి 7వ రోజు సరస్వతిదేవీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మ చైతన్యస్వరూపిణిగా నర స్వతిదేవిని పురాణాలలో వర్ణించారని, స్వేతవాహనాన్ని ఆసనంగా అధిష్టించి వీణ, దండ, కమండలము చేతబట్టుకుని సరస్వతి దేవిని దర్శనం చేసుకుంటే విద్యాభివృద్ధి, కుటుంబసౌభాగ్యం కలుగుతుందని, ఆత్మారామచంద్రస్వామి దేవాలయ పురోహితుడు కొంపెల్లి సత్యనారాయణమూర్తి భక్తులకు తెలిపారు. సరస్వతి రూపంలో ఉన్న అమ్మవారిని భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న విద్యార్ధిని, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కమలాదేవీ, పలువురు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

**-ముత్యాలమ్మవారి దేవాలయంలో**

శ్రీదేవీశరన్నవరాత్రుల్లో భాగంగా 7వ రోజు ముత్యాలమ్మ అమ్మవారు సరస్వతి దేవీరూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. లక్ష్మీనగరం వాస్తవ్యులు నంబూరి సురేష్, నాగలక్ష్మి దంపతులు వారి కుటుంబసభ్యులు ఇచ్చిన నూతన పట్టువస్త్రాలతో అమ్మవారికి అలంకరణ కార్యక్రమం నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు చుక్కా గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భద్రాద్రి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం మెడికల్ కాలనీలో భద్రాద్రి మహిళా సంఘం ఆధ్వర్యంలో 9వ రోజుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా 8వ రోజు అయిన ఆదివారం వెన్నముద్దల బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. భద్రాద్రి మహిళా సంఘం అధ్యక్షురాలు నందూరి అనురాధ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక పండుగ, 9 రోజుల పూల సంబురంలో భాగమైన పండుగలను మెడికల్ కాలనీలో గత 7 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలలో మహిళలు, చిన్నారులతో పాటు మహిళా సమాఖ్య సభ్యులందరూ కలిసి అత్యంత భక్తిశ్రద్ధలతో భారీ స్థాయిలో పూలను సేకరించి బతుకమ్మను పేర్చి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించిన భక్తులు మంత్రముగ్ధులయ్యారు.

## ఘనంగా బాలు స్వరనీరాజనం వేడుక

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని కేకే ఫంక్షన్‌హాల్ నందు శనివారం సాయంత్రం ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని బాలు స్వరనీరాజన కార్యక్రమాన్ని నిర్వహకులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ముందుగా బాల సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథులుగా భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్, ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, డా.పాల్‌రాజ్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వరలక్ష్మిసాయిరాంలు పాల్గొని ప్రసంగించారు. బాలసుబ్రహ్మణం పాటలు ముందు ముందు తరాలకు వారికి కూడా ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. ఉరుకులు పరుగుల ఒత్తిళ్ల జీవితంలో ఇలాంటి సంగీత కచేరీలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో పిల్లలు, పెద్దలు సంగీత అభిమానులు పాల్గొనడం, ఆదేవిధంగా ఆనందాన్ని కలగజేసే విషయమని వారు అన్నారు. భద్రాచలం పట్టణంలో కళలను ప్రోత్సహించే వారికి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వారు తెలియజేశారు. అనంతరం విశిష్ట అతిధులను నిర్వాహకులు శాలువా, మెమెంటోలతో సత్కరించగా కార్యక్రమ నిర్వహకులను ఏఎస్పీ రోహిత్‌రాజ్, పాకాల దుర్గాప్రసాద్‌లు సత్కరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం స్పెషల్ జైలు సూపరింటెండెంట్ ఉపేందర్, ఐటీసీ పీఆర్‌వో చెంగల్‌రావు, తిప్పనసిద్దులు, బుడగం శ్రీనివాస్, కొండిశెట్టి కృష్ణమూర్తి, తాండ్ర రమణారావు, డా.విజయరావు, జకరయ్య, జీటీఆర్ చారుగుళ్ళ శ్రీనివాస్, పసుపులేటి రామకృష్ణ, పరిమి సోమశేఖర్, స్వరనీరాజనం కార్యక్రమం నిర్వాహకులు, గాయకులు పోకల శ్రీనివాస్, ప్రెస్‌క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షులు బి.వి.రమణారెడ్డి, శ్రీధర్, పలువురు ప్రముఖులు, స్థానిక పాత్రికేయులు, సంగీత అభిమానులు, కళాకారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సారపాకలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**సారపాక, ప్రభాతవార్త :** బూర్గంపహాడ్ మండలం వ్యాప్తంగా ఊరు వాడ, చిన్న పెద్ద తేడా లేకుండా ఆదివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పారిశ్రామిక ప్రాంతమైన సారపాక గ్రామంలోని మసీద్ ఏరియాలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో మహిళలు, చిన్నారులు, బతుకమ్మ ఊయాల్లో అంటూ నిర్వహించిన వేడుకలలో చూపరులను మంత్రముగ్ధులను చేసింది. స్వచ్ఛందంగా ఆ ప్రాంత మహిళలు అందరూ కలిసి బతుకమ్మలను ఏర్పాటు చేసి ఉత్సవాలను నిర్వహించడం పండుగ వాతావరణం నెలకొంది.

## ఆదివాసీ బిడ్డలను గోండి తెగగా గుర్తించాలి

**-భాజపా గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకూరి సతీష్ కుమార్**

**చర్ల ప్రభాతవార్త :** ఐదు దశాబ్దాలుగా తెలంగాణలో జీవనం సాగిస్తున్న ఆదివాసీ బిడ్డలను గోండి తెగగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని భాజపా గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకూరి సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. చర్లలో ఆదివారం గిరిజన నాయకుడు నక్కా కన్నారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఐదోవ షెడ్యూల్ ప్రాంతం నుండి ఐదవ షెడ్యూల్ ప్రాంతమైన చర్ల మండలంలో గత 52 సంవత్సరాలుగా వచ్చి స్థిర నివాసం ఉంటూ ఎస్టీలుగా జీవనం సాగిస్తున్న ఆదివాసులకు తెలంగాణ రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం 52 సంవత్సరాల అనంతరం ఆదివారం ఎస్టీ సర్టిఫికెట్ రద్దుచేసి ఆదివాసీ బతుకులను అంధకారంలోకి నెట్టివేశారని దుయ్యబట్టారు. సరిహద్దు ఆదివాసీల సమస్యల సాధనకు రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు సాగిస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిట్రగుంట క్రాంతి కుమార్, సాదం లోకనాథం, ముత్తరాం రతయ్య, నల్లూరి ఉదయ్, రాచకొండ అనిల్, ఉదయ్ గౌడ్, అధిక సంఖ్యలో ఆదివాసీ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## సరస్వతిదేవీ అలంకారంలో శ్రీమహాలక్ష్మీ అమ్మవారు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానం దక్షిణ వైపు గల బ్రాహ్మణవీధిలో శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుని శ్రీమహాలక్ష్మీ అమ్మ వారి మండపాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం శ్రీమహాలక్ష్మీ అమ్మవారు శ్రీసరస్వతిదేవీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీసరస్వతి అమ్మవారి అలంకరణ సందర్భంగా పురవీధులలో గల 70 చిన్నారులతో సరస్వతి అమ్మవారి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. సరస్వతిదేవీ అలంకార తంతును మురళీకృష్ణ మాచార్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో మహిళలు అమ్మవారిని దర్శించుకుని కుంకుమ పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులుగా మణి, అశోక్, భార్గవ్, అనిల్, అరుణ్, సత్తి, హరీష్, రామకృష్ణ,సాయి,లక్ష్మణ్‌లు వ్యవహరించారు.

# మహాత్మగాంధీ ఆశయ సాధనకు పాటు పడాలి

**-ఆవేశంలో చేసే చర్యల వల్లే నేరాలు**
**-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, సిపి విష్ణు యస్. వారియర్**





**ఖమ్మం అక్టోబర్ 2 ప్రభాతవార్త:**
జాతిపిత మహాత్మగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటు పడాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ పిలుపునిచ్చారు. మహాత్మగాంధీ జయతిని పురస్కరించుకొని ఆదివారం జిల్లా జైల్ ఆవరణలో నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవానికి ముఖయయ అతిధిగా హాజరై మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మనిషి మంచి, చెడు ప్రవర్తన కలిగి ఉంటారని కాని మంచిని అవలంభించే వారు సమాజంలో గౌరవించబడు తారనే విషయాన్ని గమనించాల న్నారు. ఖైదీల్లో ప్రవర్తన రావాలని నేర ప్రవృతిని వీడి సమాజంలో కలిసేలా మార్పు రావాలని అన్నారు. కుటుంబ సభ్యులందరిని వదిలి జైలు జీవితం గడపడం వల్ల కుటుంబ సభ్యులంతా వేరుగా ఉండటం వల్ల పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. సమాజంలో సత్ప్రవర్తన ద్వారానే శాంతి భద్రతలు నెలకొంటాయని, అనాలోచిత క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాలు అనర్ధాలకు దారి తీస్తాయని ఆయన అన్నారు. ఖైదీల సంక్షేమం కోసం ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపట్టి జైళ్ళలో కనీస సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఖైదీలు తమ ప్రవర్తనలో మార్పు చెంది సమాజానికి తోడ్పాటునందించేందుకు దోహదపడాలని అన్నారు. పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమంలో గాంధీజీ తత్వమనేది సమ్మిళి తమై ఉంటుందని, ఆవేశంలో చేసే చర్యల వల్ల నేరాలకు పాల్పడం జరుగుతందని ప్రతి విషయంలో ఆలోచనతో ప్రశాంతతో ఉన్నప్పుడు ఎలాంటి అనర్ధాలకు తావుండదని అన్నారు. జైలు జీవితం గడిపి శిక్ష కాలం పూర్తయి విడుదలయి సమాజంలో మంచి ప్రవర్తన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసస్ సెక్రటరీ ఎండి అబ్దుల్ జావిద్ పాషా, జిల్లా జైలు సూపరిటెండెంట్ శ్రీధర్, జైలర్ సక్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జాతిపిత మహాత్మగాంధీ జయంతిని ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి నగర మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ ఆదర్శ్ సురభిలు హాజరై గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి గాంధీజీ చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప మేయర్ ఫాతిమా జోహారా



ముక్తార్, సహాయ కమిషనర్ మల్లీశ్వరి, మేనేజర్ విజయనంద్, ఈఈ కృష్ణలాల్, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**ప్రభాతవార్త ఖమ్మం అక్టోబర్ 2:**
జాతిపిత మహాత్మగాంధీ 153వ జయంతి సందర్భంగా బోనకల్ రోడ్‌లోని వాసవి క్లబ్ సాయి గణేష్ నగర్ ఆధ్వర్యంలో చర్చికాంపౌండ్ గాంధీపార్కులోని గాంధీ విగ్రహానికి కార్పొరేటర్ గొల్ల చంద్రకళ,క్లబ్ ప్రెసిడెంట్ తేలికుంట్ల ఓంకార్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశానికి స్వాతంత్ర్యంలో గాంధీ కీలకభూమిక పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి విశ్వనాథం, వర్కింగ్ ప్రెసిడెంట్ రాయపూడి రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు దోగుపర్తి నాగేశ్వరరావు, చెడె కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మండల పరిషత్‌లో గాంధీ జయంతి

**రఘునాథపాలెం అక్టోబర్ 2 ప్రభాతవార్త:**



జాతిపిత మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి భూక్యా గౌరి, ఎంఈఓ మూడు శ్రీనివాస్, ఎంపిడివో రాఘువరపు రామకృష్ణ, పర్యవేక్షకులు షేక్ జానిమియా, మాజీ సర్పంచ్ భూక్యా లాలు, ఎంపివో శ్రీనివాసరెడ్డి, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల సమక్షంలో క్రీడాకారుల ఎంపిక

**స్తంభాద్రి అక్టోబర్ 2 ప్రభాతవార్త:**
ఖమ్మం నగరంలోని పర్ణశాల ఎదురుగా డైయిరీ ప్రాంగణంలో తల్లిదండ్రుల సమక్షంలో జిల్లా స్థాయి క్రీడాకారుల పోటీల ఎంపిక ఆదివారం విజయ డైయిరీ కేంద్రంలో పెద్దల సమక్షంలో నిర్వహించారు. ఈ నెల 14 నుండి 16వ తేదీ వరకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు తెలంగాణ స్టేట్ టేక్‌హుండో పోటీలను పురస్కరించుకొని క్రీడాకారులు పాల్గొనదలచిన విషయాలపై అభ్యర్ధుల ఆధ్వర్యంలో నిర్ణయించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీలను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా జట్టులో ఎల్. దీపక్, గ్రేసీ, ఎన్.రుత్విక్, పి.లక్ష్మి,డి.కార్తికేయ, పి.కార్తీక్, కె. సిరిచందన, పి. లోకేష్, ఎన్.అక్షర, వి.లోహిత్,ఎ.డేవిడ్ ప్రకాష్, ఎండి



అఫ్‌రుద్దీన్, సిహెచ్ శ్రావణి, ఎండి అజ్ఘర్, ఎ.జాన్ ప్రకాష్, ఎన్. అక్షితచంద్ర, జి. నరేష్, ఆయా స్థానాల్లో ఎంపిక కానున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ జి. రామకృష్ణ యాదవ్, సిఐ రవీందర్, గున్ని శివకుమార్ యాదవ్, జిల్లా జనరల్ సెక్రటరీ జి. ప్రశాంత్, జిల్లా కోచ్ జి. రామకృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

## చిమ్మపూడిలో గొర్రెల సహకార సంఘం ఎన్నిక



**రఘునాథపాలెం అక్టోబర్ 2 ప్రభాతవార్త:**
రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో ఆదివారం గొర్రెల సహకార సంఘం ఎన్నికల్లో పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. నూతన అధ్యక్షుడిగా బట్టా శ్రీనివాసరావు, కార్యదర్శిగా చింతల రమేష్‌ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా సత్తి మోహన్‌రావు, డైరెక్టర్‌లుగా తెల్లబోయిన నరేష్, చల్లా రమేష్, మర్రి సుజాత, తెల్లబోయిన భారతమ్మలను నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గౌరవ సలహాదారుడిగా యాదవ సంఘనికి చెందిన మండల జీఎంపీఎస్ నాయకుడు బోనెబోయిన పాపయ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికైన నూతన పాలకవర్గం మాట్లాడుతూ.. గొర్రెల సొసైటీకి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.




## అమ్మవారికి పూజలు నిర్వహించిన మేయర్

**-19వ డివిజన్‌లో అన్నదానం**



**కార్పొరేషన్,అక్టోబర్ 2 ప్రభాతవార్త:**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని ప్రభాత టాకీస్ రామాలయంలో రాజస్థానీ నవయువక్ మండలి వారు ఏర్పాటు చేసిన 22వ వార్షికోత్సవ దుర్గాదేవి నవరాత్రుల మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సరస్వతి దేవీ అలంకారంలో అమ్మవారిని నగర మేయర్ పునుకొల్లు నీరజ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా ముక్తార్, వన్‌టౌన్ సిఐ చిట్టిబాబు, మిత్ర శ్రీనివాస్,రాజస్థాన్ నవయువక్ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్ ముస్తఫానగర్‌లో దేవీ నవరాత్రుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో నగర మేయర్ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నప్రసాదాల దాతలకు మేయర్ చేతుల మీదుగా సన్మాంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ, డివిజన్ అధ్యక్షులు పరమేష్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన ప్రధాత సరస్వతి మాత

**-యర్రం బాలగంగాధర్ తిలక్**

**కార్పొరేషన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:**



సరస్వతి మాత కేవలం చదువుల తల్లి మాత్రమే కాదని సర్వశక్తి సామర్ధ్యాలను తన భక్తులకు ప్రసాదిస్తుందని దేవీ భాగవతం నవమస్కంధం ఐదో అధ్యాయం వివరిస్తోందని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం అసెంబ్లీ ఏ బ్లాక్ అధ్యక్షులు, నగర పాలక సంస్థ మాజీ కార్పొరేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ తెలిపారు. ఖమ్మం నగరంలోని ఆలయాల్లో ముఖ్యంగా దేవీ ఆలయాల్లో దసరా మహోత్సవాలు ఘనంగా జరిగాయి. నగరంలోని పలు ఆలయ కూడళ్ళలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. పుర వీధులు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. స్థానిక వల్లాలవారి తోటలోని శ్రీ పంచముఖ సహిత శ్రీ వీర బాలంజనేయస్వామి వారి దేవస్థానంలో 13వ వార్షికోత్సవంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం శ్రీ సరస్వతి ఆలంకారం పూజ కార్యక్రమాలు జరిగాయి. పిల్లలచే సామూహిక సరస్వతి పూజ నిర్వహించారు. పుస్తక పూజ అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది. యర్రం బాలగంగాధర్ తిలక్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ వల్లాల విశ్వేశ్వరరావు, ఆలయ అర్చకులు పవన్‌కుమార్ చార్యులు, సాయి, ఉదయ్, చంద్ర, లక్ష్మయ్య, శ్రీను, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.




# పూర్వవిద్యార్ధుల సౌజన్యంతో జాతిపిత విగ్రహావిష్కరణ

అశ్వాపురం,అక్టోబర్02,ప్రభాతవార్త. జాతిపిత మహాత్మాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1986-87పదవ తరగతి పూర్వవిద్యార్ధులు పాఠశాల ఆవరణలో మహాత్ముడి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తహశీల్దార్ వి సురేష్‌కుమార్ హాజరై మాట్లాడుతూ గాంధీ అహింస, శాంతి ఆయుధాలుగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన తీరును అభివర్ణించారు. మహాత్ముడి జీవితాన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహాత్ముడి జన్మదినం రోజు ఆయన విగ్రహావిష్కరణ చేయడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో దోసపాటి పిచ్చేశ్వరరావు, కొర్లకుంట రాంబాబు, కొర్లకుంట



చిన్న వెంకటేశ్వరరావు, ఒరుగంటి రమేష్‌బాబు, మల్లాది శ్రీనివాసరావు, బెజ్జంకి వీరబ్రహ్మాచారి, బొల్లు రమేష్, బాణాల ముత్తారెడ్డి, గడకారి రవికుమార్, నర్రా శ్రీనివాసరావు, ఎల్లంకి లక్ష్మణరావు, గోపాల కృష్ణారెడ్డి, గడిపూడి పద్మ, జక్కంపూడి కోటేశ్వరి, బి వెంకటరమణ, బుజ్జి, రాంబాబు ,శ్రీనివాసరెడ్డి,ె ంబ్బలపల్లి పద్మ, చిట్టూరి భారతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, కంకణాల జ్యోతి, పిన్నమనేని రత్నకుమారి, కన్నం రమాదేవి పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం ఆర్ధిక సాయం

మణుగూరు,ప్రభాతవార్త, అక్టోబర్02:



మణుగూరు పట్టణంలోని ఫ్రెండ్స్ ఫ్లెక్సీ యజమాని హనుమంతుల శ్రీనివాస్ గత కొంతకాలంగా కిడ్నీ వ్యాదితో బాదపడుతుండగా ఆదివారం మణుగూరు మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వన్నం కృష్ణమోహన్, గాండ్ల సురేష్, కుర్రి నాగేశ్వరరావు, వలసాల వెంకటరామారావులు పరామర్శించి రూ.10వేలు ఆర్ధిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం నాయకులు ఎడవల్లి వెంకటయ్య, బేతంచర్ల వెంకటేశ్వర్లు, గాండ్ల మల్లయ్య, పాకాల రమాదేవి, లక్ష్మి, సత్యనారాయణ, సురేంద్రపటేల్ పాల్గొన్నారు.

## ఓసీలో దసరా శరన్నవరాత్రుల పూజలు

మణుగూరు,ప్రభాతవార్త, అక్టోబర్02:



సింగరేణి సంస్థ మణుగూరు ఓసీలో దసరా శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా శ్రీవిజయదుర్గ మైసమ్మతల్లి ఆలయంలో చతుర్ధి వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, మేనేజర్ రాజేశ్వ రరావు, ఇంజనీర్ రవీందర్, రవి, వెంకటేశ్వరరావు, జ్యోతీర్మయి, శ్రీనివాసశర్మ, కేశవశర్మ, ఇంతియాజ్‌పాషా, బిక్కసాని రవి, రామ్మోహన్‌రెడ్డి, నగేష్, ఉపేందర్‌రావు పాల్గొన్నారు.

## మహాత్మునికి మహానివాళులు

మణుగూరు,ప్రభాతవార్త, అక్టోబర్02:

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను మణుగూరు మండల టీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహాత్ముని చిత్రపటానికి మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గాంధీజీ భారతదేశ ప్రజల స్వాతంత్ర్యం, అభ్యున్నతి కోసం ఎంతగానో శ్రమించారన్నారు. మహాత్మాగాంధీ త్యాగాలు ఎప్పటికీ మరచిపోలేనివన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, రామిడి రామిరెడ్డి, యాదగిరిగౌడ్, నర్సింహారావు, బాబ్‌జానీ, వెంకట్‌రెడ్డి, ఎడ్ల శ్రీను, ముద్దంగుల కృష్ణ, రహీమ్, వేముల లక్ష్మయ్య, రమణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.



## కనకదుర్గమ్మ ఆలయంలో అన్నదానం

మణుగూరు,ప్రభాతవార్త, అక్టోబర్02:



మణుగూరు మండలం అశోక్‌నగర్ గ్రామంలోని శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేసి భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, సీఐ ముత్యం రమేష్, పోశం సత్యనారాయణ, మాధవి, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

మణుగూరు,ప్రభాతవార్త, అక్టోబర్02:



మణుగూరు పట్టణ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం జాతిపత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మణుగూరు గాంధీబొమ్మ సెంటర్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చందా సంతోష్‌కుమార్, పీరినాకి నవీన్, బీరం సుదాకర్‌రెడ్డి, కాటబోయిన నాగేశ్వరరావు, నాంగేంద్రబాబు, గోవర్ధన్, మధు, లక్ష్మి పాల్గొన్నారు.

## విద్యాకుసుమానికి ఎన్నారై ఫౌండేషన్ చేయూత

అశ్వాపురం,అక్టోబర్02,ప్రభాతవార్త.



మండలపరిధిలోని మొండికుంటకు చెందిన విద్యాకుసుమం బిందుప్రియ ఉన్నత చదువులకు ఆదివారం ఎన్నారై ఫౌండేషన్ 55వేల రూపాయల చెక్ అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నారై ఫౌండేషన్ ఖమ్మం జిల్లా ఇంచార్జి బండి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్ధిక ఇబ్బందులతో చదువుకు దూరమవుతున్న విద్యార్ధులకోసం ఇతర దేశాలలో వుంటున్న కొందరి మిత్రుల సహకారంతో ఆర్ధికసాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎన్నారై ఫౌండేషన్ ఇంచార్జి శ్రీనివాసరెడ్డి, బాల్యమిత్రులు సురకంటి ప్రభాకర్‌రెడ్డి, తూము సత్యనారాయణ, పగడాల రాంరెడ్డి, కమటం అంజయ్య పాల్గొన్నారు.

## పీవోడబ్ల్యు మహాసభలను జయప్రదం చేయండి

ములకలపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:



అక్టోబర్ 8, 9 తేదీల్లో పీవోడబ్ల్యు ఆధ్వర్యంలో 7వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని మండల పరిధిలోని ముత్యాలం పాడులో పీవోడబ్ల్యు మండల కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్, కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యురాలు కల్లూరి పద్మ మాట్లాడుతూ మహిళలు నేటికీ ఏ మాత్రం విలువ, గౌరవం, గుర్తింపు లేని ఇంటి చాకిరీలో, పిల్లల పెంపకంలో అత్యధిక సమయం వెచ్చిస్తున్నారన్నారు. స్త్రీ, పురుష సమానత్వాన్ని కోరుతూ పీవోడబ్ల్యు నారాయణపేటలో చేపట్టే మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు, ఎంపీటీసీ మడకం విజయ, ఈసం లత, ఈసం వెంకటలక్ష్మి, వెంకటరమణ, వెంకటమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

కరకగూడెం,ప్రభాతవార్త: కరకగూడెం మండల కేంద్రంలో కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఆదివారం ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, ఉమ్మడి ఖమ్మం జిల్లాల మాజీ జెడ్పి చైర్మెన్ చందా లింగయ్య దొర. కరకగూడెం మండల అద్యక్షుడు జయ్యద్ ఇక్బాల్ హుస్సేన్. స్థానిక సర్పచ్ ఊకే రామనాథం, నాగబండి వెంకటేశ్వర్లు, కనుసోత్ సాగర్. బైరిశెట్టిరామారావు పాల్గొన్నారు గాంధీజీ విగ్రహానికి నివాళులర్పించారు.



# గాంధీ కలలు కన్న దేశం సమైక్యతకు శాంతి సందేశం : ఎమ్మెల్యే





**ఇల్లెందు, ప్రభాతవార్త :** భారత జాతిపిత మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతిని ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహాత్ముడు దేశ సమైక్యత కోసం శాంతి సందేశం ఇస్తే, జైజవాన్, జైకిసాన్ సృష్టికర్త లాల్ బహుదూర్ శాస్త్రి అన్నారు. సత్యాగ్రమే ఆయుదంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది మంది భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యం అదించిన ఘనత జాతిపితదేనని కొనియాడారు. లాల్ బహుదూర్ శాస్త్రి దేశ రెండో ప్రధానిగా కొంత కాలమే పనిచేసి భారతావనిపై తనదైన ముద్ర వేసిన వ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, ఇల్లెందు మున్సిపల్ వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, రైతుబంధు సభ్యులు పులిగండ్ల మాధవరావు, కౌన్సిలర్ జేకే శ్రీనివాస్, నాయకులు పరుచూరి వెంకటేవ్వరరావు, అబ్దుల్ నబి, హరికృష్ణ, గుండా శ్రీకాంత్, వసంతరావు, కొక్కు నాగేశ్వరరావు, చీమల వెంకటేశ్వర్లు, ఎల్.కృష్ణ, తాండ్ర నాగరాజు, గిన్నారపు రాజేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి**

పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమ్‌బజార్‌లోని గ్రంథాలయం ముందు విగ్రహానికి నివాళుర్పించారు. నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలు చేశారని, ఉప్పు సత్యాగ్రహ దీక్ష చేసి ఆంగ్లేయులను దేశం నుంచి పారదోలారని అన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డేనియల్, మండల అధ్యక్షుడు పులి సైదులు, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్‌కోరి, ప్రధాన కార్యదర్శి జాఫర్, పీసీసీ సభ్యుడు డాక్టర్ జి.రవి, ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ శంకర్‌నాయక్, సైదామియా, లింగంపల్లి శ్రీనివాస్, మసూద్, మహమూద్, జీవీ భద్రం, గొడుగు వేణు, ఆర్.జగన్నాథం, కె.లక్ష్మణరావు, కృష్ణ, వెంకటనారాయణ, ఇబ్రహీం, చెంచమ్మ, సలీం, కమల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ హిందూ వర్తక గ్రంథాలయం ప్రారంభం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు పట్టణంలోని 18వ వార్డులో గల పురాతన గ్రంథాలయం శ్రీ సీతారామ హిందూ వర్తక గ్రంథాలయాన్ని ఆదివారం ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పున: ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1939లో స్థాపించి ఆనాటి నుంచి కూడా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ వివిధ దశలవారిగా ఎప్పటికప్పుడు పున: ప్రారంభించడం అనేది గొప్ప విషయమని ఎమ్మెల్యే కొనియాడారు. స్వాతంత్ర్యానికి పూర్వమే పట్టణంలో గ్రంథాలయం ఏర్పాటు చేయడం జరగడం అనేది గొప్ప విషయమని, ఆనాటి నుంచి ఈనాటి వరకు కమిటీ ముందు తరాల వారికి పుస్తక పరిజ్ఞానాన్ని అందించడానికి గ్రంథాలయాన్ని కొనసాగింపుగా చేయడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ హిందూ వర్తక గ్రంథాలయ కమిటీ సభ్యులు జుగల్ కిశోర్ ఖండేల్‌వాల్, మురళీధర్ భూతడ్, కొప్పురావురి భాస్కర్‌రావులు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, హరిసింగ్‌నాయక్ దంపతుల్ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, వార్డు కౌన్సిలర్ పాబోలు స్వాతి, పులిగండ్ల మాధవరావు, సీఐ బానోత్ రాజు, నాయకులు సుధీర్ తోత్లా (బబ్లూ), పరుచూరి వెంకటేశ్వరరావు, ఆ వార్డుకు చెందిన పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో మహాత్మునికి నివాళి



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు మున్సిపల్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమీషనర్ అంకుషావలిలు మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వారా రవి, అంకెపాక నవీన్‌కుమార్, కుమ్మరి రవీందర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం స్టేషన్ బస్తీలోని మహాత్ముని విగ్రహానికి మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషాలు కూడా పూలమాలలు వేశారు. ఇల్లెందు మున్సిపాలిటీకి స్వచ్ఛ సర్వేక్షన్-2022 సౌత్ ఇండియాలో 18వ ర్యాంకు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రథమ స్థానం వచ్చిందని తెలిపారు. ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ సూచనలతో మునుముందుకు వెళ్లి పరిశుభ్రతే ధ్యేయంగా కలిసి పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో 20,21 వార్డుల కౌన్సిలర్లు మొగిలి లక్ష్మి, కొండపల్లి సరిత, వార్డు పెద్దలు కోటయ్య, నారాయణ, మల్లయ్య, శివకుమార్, నరసయ్య, రవినాయక్, చందు, హరిగోపాల్, శర్మ, కాజా, జాఫర్, ఉపేందర్, ప్రకాష్‌లు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన డీజీఎం పర్సనల్



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు ఏరియాలో సోమవారం నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ పండుగ నిర్వహించే జేకే కాలనీలో సింగరేణి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆట-పాట వేడుకలు నిర్వహించే ప్రదేశాన్ని డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు ఆదివారం పరిశీలించారు. మహిళలకు సౌకర్యంగా ఉండే విధంగా, కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గ్రౌండ్‌లోనే బతుకమ్మల నిమజ్జనం కొరకు నీటి కొలను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి సద్దుల బతుకమ్మ వేడుకలు జరగనున్నాయని వివరించారు. కార్యక్రమంలో సివిల్ అధికారి వెంకటేశం, ఎంటీ పర్సనల్ సాయి స్వరూప్‌లు పాల్గొన్నారు.

## 10 శాతం రిజర్వేషన్‌ను స్వాగతిస్తున్నాం

**ఇల్లెందు, ప్రభాతవార్త :** గిరిజనుల కోసం 10 శాతం రిజర్వేషన్ పెంచుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర సమితి సభ్యుడు గుగులోత్ కృష్ణ తెలిపారు. కేసీఆర్ షెడ్యూల్ తెగల రిజర్వేషన్లు ఆరు నుంచి 10 శాతానికి పెంచుతూ 33 జీవోను విడదల చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ సబ్బండ వర్ణాల అభివృద్ధి జరిగినప్పుడే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు.

## మద్దిశెట్టికి ఇల్లెందులో సన్మానం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** మినిస్ట్రీ ఆఫ్ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ భారత ప్రభుత్వ సలహాదారు, భారతీయ సర్వ స మాజ్ మహా సంఘ్ జాతీయ అధ్యకులు రామ్‌కుమార్ వాలియా, మద్దిశెట్టి సామేలు గత 20 ఏళ్లుగా చేస్తున్న సేవలను గుర్తించి న్యూ డిల్లీలో ప్రశంస అవార్డు ఇచ్చారు. ఇల్లెందులో భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు చింతా నరసింహారావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వర్స వెంకన్నలు ఆదివారం మద్దిశెట్టి సామేలును ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఫయ్యాజ్, అస్లాం, జైసింగ్ జాదవ్, అల్తాఫ్‌లు మద్దిశెట్టిని సన్మానించారు. కార్యక్రమానికి హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ నేషనల్ ప్రెసిడెంట్ ఉన్నం జ్ఞానసుందరి, వైస్ ప్రెసిడెంట్ చలామాల హైమవతి, సుబ్బారావు, ఎల్‌హెచ్‌పీఎస్ అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్‌నాయక్, బీఎస్ఎస్ఎం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, గరిడేపల్లి రవి, యాకన్న పాల్గొన్నారు.




## మహాత్మగాంధీ ఆశయాలను కొనసాగిద్దాం

**టేకులపల్లి, ప్రభాతవార్త:** మహాత్మగాంధీ ఆశయాలను కొనసాగిద్దామని తెలంగాణ జనసమితి నియోజకవర్గ ఇంచార్జీ గుగులోత్ భద్రునాయక్ అన్నారు. అదివారం మహాత్మగాంధీ జయంతి సందర్భంగా విగ్రాహనికి పూల మాలలు వేని నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎల్‌టి ఎస్టీ ఎంప్లాయిస్ ఆసోసియేషన్ అద్యక్షుడు బోడ గన్న, బానోత్ శంకర్, గుగులోత్ నరేందర్‌నాయక్, భూక్య రవి, భూక్య మంగీలాల్ పాల్గొన్నారు.

## జాతిపిత జయంతి వేడుకలు



**టేకులపల్లి,ప్రభాతవార్త:** ఘనంగా జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలు మండలంలో నిర్వహించారు. అదివారం ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని పలు గ్రామ పంచాయతీ కార్యాక్రమాలలో గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి సర్పంచులు, కార్యదర్శులు, వార్డు సభ్యులు,తహశీల్దార్ కార్యలయంలో, మండల పరిషత్ కార్యలయంలో, బేతంపూడి సోసైటి కార్యాలయంలో టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన వారిలో నాయకులు, సర్పంచులు, ఉన్నారు.

## కొమ్ముగూడెంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**ఇల్లందురూరల్,ప్రభాతవార్త:** మండలంలోని కొమ్మగూడెంలో వెలిసిన బహుజన పూజారుల శివశక్తుల సేవాసమివితి అధ్వర్యంలో ఆదివారం బతుకమ్మ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ బహుజన పూజారుల శివవత్తుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బాబురావు,ప్రధాన కార్యదర్శి కోటిశ్వరిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మ పండుగ రాష్ట్రంలో అత్యంత ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు.సంస్కృతి,సాంప్రదదాయలకు ప్రతీకగ నిలిచే పండుగలను,వాటికి మూలాలైన శివసతులు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు పుల్సం సుభద్ర,పుల్సం స్వామి,రాంబాబు, పద్మ,కవిత, రోజా,గీతమ్మ,సుభద్ర,భాగ్యలక్ష్మి,కమలమ్మ,శ్రావణి,అనిత పాల్గొన్నారు.

## జవ్వాజి లేని లోటు ఎవరూ పూడ్చలేరు

**గుండాల, అక్టోబరు 2 ప్రభాతవార్త :**



జవ్వాజి లక్ష్మినారాయణ లేని లోటు ఎవరూ పూడ్చలేరని ఆదివారం తుడుదెబ్బ మండల నాయకులు గోవింద నర్సింహారావు అన్నారు. మండల కేంద్రంలో జవ్వాజి 59వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్ జంగిల్ జమీన్ కోసం ఉద్యమాలు నిర్వహిస్తున్న ఆదివాసీ ప్రజలు ప్రధాన నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. దేశంలో ఆదివాసీ ప్రజలపై రోజురోజుకీ ప్రభుత్వ దాడులు పెచ్చుమీరాయని అటవి నుండి ఆదివాసీ ప్రజలను వెళ్ళగొట్టేందుకు పార్లమెంట్ సాక్షిగా కుట్రలు జరుగుతున్నాయని వీటిని తిప్పికొట్టేందుకు ఆదివాసీ యువత సంఘం జెండాను ఎత్తుకుని ఉద్యమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి రమేశ్, ఆజాద్, ఈసం వెంకన్న, ఎస్‌కె సాహెబ్, మొక్క రాజు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతి పూజలు- సామూహిక అక్షరాభ్యాసాలు -మహాఅన్నదానం

*దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :* మండలంలో సరస్వతి అమ్మవారి పూజలు భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం అమ్మవారి సరస్వతి అవతారం కావడంతో భక్తులు అక్షరభ్యాసం చేశారు. తెల్లవారుఝామునుండే గాంధీ బొమ్మసెంటర్‌లో ఏర్పాటు చేసిన దేవీనవరాత్రి ఉత్సవాలలో భక్తులు పాల్గొనడానికి సిద్ధం అయ్యారు. అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రంలో సరస్వతి పూజలు చేయించుకొని ఆరోజు విద్యాభ్యాసం చేస్తే విద్యల్లో మంచిగా రాణిస్తారనే భక్తుల నమ్మకంతో వందల సంఖ్యల్లో బాలికల తల్లిదండ్రులు అమ్మవారి దగ్గర క్యూ కట్టారు. గాంధీబొమ్మ సెంటర్‌లో నవరాత్రి ఉత్సవ కమిటీ సబ్యులు భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా సకల ఏర్పాట్లు చేశారు. దాదాపుగా 2 గంటలసేపు జరిగిన పూజా కార్యక్రమాలలో అమ్మవారి ఆశీర్వాదం పొంది భక్తులు తృప్తి చెందారు.

**పాల్గొన్న యంయల్ఏ మెచ్చా**

అమ్మవారి పూజా కార్యక్రమాలకు





అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు హాజరయ్యారు. ప్రత్యేకంగా పూజలు జరిపి అమ్మవారి తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమంలో కొద్దిసేపు అన్నప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. భక్తులతో కొద్దిసేపు ముచ్చటించారు. అమ్మవారి ఉత్సవాలను గాంధీబొమ్మ సెంటర్‌లో నిర్వహిస్తున్నందున , అక్కడికి వచ్చిన యంయల్ఏ మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు, మండల ఆర్యవైశ్యులు, స్థానిక టిఆర్‌యస్ నాయకులు యంయల్ఏ కు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నవరాత్రి ఉత్సవకమిటీ సభ్యులు దారా ప్రసాద్, పసుమర్తి సత్యనారాయణ, నారాయణమూర్తి, పసుమర్తి రామభద్రరావు, దారా రాంబాబు, శ్రీనివాస్, దారా జ్యోతి, టిఆర్‌యస్ నాయకులు స్థానిక సర్పంచ్ ఉయ్యాల వెంకటేశ్వరరావు, వైస్ సర్పంచ్ దారా యుగంధర్, వైస్ యంపిపి దారా మల్లిఖార్జునరావు, మండల పార్టీ నాయకులు దొడ్డాకుల రాజేశ్వరరావు, గాజుబోయిన ఏసుబాబు, యార్లగడ్డ బాబు, చిట్టిబాబు,




## ఘనంగా మహాత్ముల జన్మదిన వేడుకలు



*అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 02, ప్రభాతవార్త*

జాతిపిత మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జన్మదిన వేడుకలను మండలంలో ఆదివారం ఘన ంగానిర్వహించారు. పలు ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలతో పాటు మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయప్రాంగణంలో ఉన్న మహాత్ముల విగ్రహాలకు ఆర్యవైశ్య సంఘ నాయకులు, మండల కాంగ్రేస్ ఇన్‌చార్జ్ వనమా గాంధీఅధ్యక్షతన పాలాభిషేకం నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శాంతి, అహింస మార్గంలోనే స్వాతంత్ర్యం సాధ్యమని నమ్మి తెల్లదొరలను తరిమికొట్టిన అహింసావాది మహాత్మునిఅడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని, ఆయన ఆశయాలను కొనసాగించాలని కొరారు. ఈ కార్యక్రమాలలోయం.పి.పి సున్నం లలిత, సర్పంచ్ బోడా పద్మ, పంచాయతీ అధికారులు, జంగాల శ్రీనివాసరావు, దోసపాటిరాంబాబు, గోళ్ళ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాయిత్రీ ఆశ్రమంలో అక్షరాభ్యాసాలు

*దమ్మపేట ,అక్టోబర్ 2 ప్రభాతవార్త* : మండల కేంద్రంలోని గాయిత్రీ అశ్రమంలో వ్యవస్థాపక గురూజీ ప్రేమ్ సుస్థిర మూర్తీజీ సూక్ష్మ సంరక్షణలో శ్రీ గాయిత్రీ అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సరస్వతిదేవీ అవతారం కావడంతో భక్తులు చిన్నారులను అక్షరాభ్యాసం చేయించుకునేందుకు అధికసంక్యలో ఆలయానికి తరలి వచ్చారు. హైద్రాబాద్ కు చెందిన ఇన్‌కమ్ టాక్స్ డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస్ తన కుటుంబం సమేతంగా గాయిత్రీ ఆలయానికి వచ్చి గురూజీ ఆశీర్వాదం పొందారు. చుట్టు ప్రక్కల పల్లె ప్రాంతాలనుండి నిరుపేదలు సైతం ఆలయానికి వచ్చి అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. నేడు 108 బిందెలతో శ్రీ అమ్మవారికి జలాభిషేకం కార్యక్రమం ఉంటుందని గురూజీ భక్తులకు సూచించారు. భక్తులు ఉదయాన్నే 8గంటలలోపుగా ఆలయానికి రావాలని కోరారు. కార్యక్రమంలో భక్తులు గొట్టిపూళ్ళ



సుజనారాణీ, రాచూరి లక్ష్మీ, బాలాజీ తదితరులు ఉన్నారు. మండలంలోని వడ్లగూడెం దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో బిజెపి అశ్వారావుపేట కన్వీనర్ గొట్టిపూళ్ళ దుర్గాశ్రీనివాసరావు దంపతులు ప్రత్యేక కుంకుమ పూజలు గావించి అమ్మవారికి నూతన వస్త్రాలను బహూకరించారు.

## ఘనంగా గాంధీ జయంతి



*దమ్మపేట ,అక్టోబర్ 2 ప్రభాతవార్త :* మండలంలో పలు చోట్ల గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దీనిలో భాగంగానే మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో యంపిపి సోయంప్రసాద్, వైస్ యంపిపి దారా మల్లిఖార్జునరావు, కార్యాలయ సిబ్బంది శ్రీనివాసరావు, దాస్, తదితరులు పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైస్‌యంపిపి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో మహాత్మాగాంధీ చేసిన సత్యాగ్రహ దీక్ష మరువలేనిదన్నారు. ఆనాటి పోరాటాల కారణంగానే నేడు భారతీయులు సుఖసంతోషాలతో జీవిస్తున్నారన్నారు. దీనితో పాటుగా లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన జయంతి సందర్భంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో షేక్ సుభానీ ఉన్నారు.

## గాంధీకి ఘన నివాళులర్పించిన సర్పంచ్

*కామేపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఆదివారం సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ....మహాత్మా ఆశయ సాధనకు యువతతోపాటు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాతలింగాలలో గాంధీ జయంతి వేడుకలు

*కామేపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పాతలింగాల గ్రామంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని నియోజకవర్గ టీపీసీసీ సభ్యులు రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి మహాత్మాగాంధీ విగ్రహానికి ఆదివారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కిన్నెర నాగయ్య, ఎంపీటీసీ సభ్యులు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, పంచాయితీ సెక్రటరీ మోహన్, గ్రామ పెద్దలు రామ్‌రెడ్డి పుల్లారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఎస్ఎంసి చైర్మన్, అంగన్వాడీసిబ్బంది పాల్గొన్నారు.

## నాగేశ్వరరావును పరామర్శించిన సంజీవ్‌నాయక్

*కామేపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామానికి చెందిన పగిడిపల్లి నాగేశ్వరరావును సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ్‌నాయక్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని కోరారు. స్వయం సహాయక సంఘాల మహిళలు అన్ని రంగాల్లో రాణించి స్వయం సమృద్ధిని సాధించి ప్రగతి పథంలో పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన మండల అధ్యక్షులు నందులాల్, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, మామిడాల లచ్చమ్మ, దొంగల బాలస్వామి, తురక దాసు, మామిడాల మోహన్‌రావు, ఇనపనూరి చంద్రశేఖర్, ఆర్‌సీఎం యూత్ అధ్యక్షులు దొంగల సునీల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌కెపురంలో సామూహిక కుంకుమార్చన,



*కామేపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:*

రామకృష్ణాపురంలో సువర్చల సహిత అభయాంజనేయ స్వామి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారంవైభవంగా సామూహిక కుంకుమార్చన, అక్షరాభ్యాసం నిర్వహించారు. 7వ, రోజు



అమ్మవారు భక్తులకు శ్రీదేవి అవతారంలో దర్శనమిచ్చారు. విశేష పూజలు సహస్రనామార్చనలను ఘనంగా నిర్వహించారు. కుంకుమ పూజ దాతలు దూదిపాల శ్రీనివాసరావు, ధర్మపత్ని లక్ష్మీ వారి కుమారుడు వివేకానంద వారి సహకారంతో విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, మహిళలు పోలూరి కళావతి, హైమావతి, సీత, సుజాత, మౌనిక, రమా, ప్రమీల, లక్ష్మీ పాల్గొన్నారు.

## పైడిపల్లి కిషోర్ కుమార్‌కి ఘన సన్మానం

*బోనకల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త :*

మధిర నియోజకవర్గం నుంచి పీసీసీ మెంబర్‌గా ఎన్నికైన మాజీ డీసీసీ కార్యదర్శి పైడిపల్లి కిషోర్‌కుమార్‌ని బోనకల్ గ్రామ శాఖ ఆద్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న కిషోర్‌కుమార్ లాంటి వ్యక్తి మరీన్ని పదవులు అధిరోహించాలని కోరారు. కిషోర్‌కుమార్ మాట్లాడుతూ.... తనపై సమ్మకంతో తనకి పదవి అప్పగించడంతో తన బాధ్యత మరీంత పెరిగిందని, జిల్లాలో పార్టీని మరీంత పటిష్టవంతంగా పరిచేందుకు సాయ శక్తుల కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు గాలి దుర్గారావు, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, గ్రామ శాఖ అద్యక్షుడు మరీదు శ్రీనివాసరావు, మండల ఎస్సీ సెల్ నాయకులు మారుపల్లి ప్రేమ్‌కుమార్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు వరికోటి వెంకటి, వైస్ ఎంపీపీ గుగులోత్ రమేషన, గాంధీపథం నాయకులు పాసంగుల కోటేశ్వరరావు, వార్డు మెంబర్ కనగల నాని, షేక్ గపూర్, గ్రామ కాంగ్రెస్ నఆయకులు యార్లగడ్డ శ్రీను, ఠాగూర్, బాలకృష్ణ, చారి, తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు ముస్తాబైన కోటమైసమ్మ ఆలయం

## -ఆలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభం-అక్టోబర్ 5 నుండి 10వరకు జాతర నిర్వహణ

*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 2*

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి పంచాయతీలో గల శ్రీకోటమైసమ్మ దేవాలయ ప్రాంగణంలో దసరా ఉత్సవాల సందర్భంగా కోటమైసమ్మ జాతర ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి, ఖమ్మం, భద్రాద్రి జిల్లాలో రెండవ అతిపెద్ద జాతరగా చెప్పుకునే ఈ జాతర మరికొద్దిరోజుల్లో భక్తులను కనువిందు చేయనుంది. కొలిచినవారికి కొంగుబంగారమై భక్తులు తలచిన కోర్కెలు తీర్చే తల్లిగా ఆలయ ప్రాంగణంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంబమయ్యాయి. కోటమైసమ్మ అమ్మవారి జాతర విజయదశిమి నాడు ప్రారంభమై ఐదురోజుల పాటు అంగరంగ వైభవంగా జరుగుతుంది. అయితే ఆలయకమిటి ఐదు రోజులకు సంబంధించి జరిగే జాతర ఏర్పాట్లను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఇతర జిల్లాల నుండి కూడా ఈ జాతరకు లక్షమందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. వాహనపూజలకు ఇక్కడ చాలా ప్రసిద్ధి, ఈ ప్రాంతంలో నూతన వాహనాలు కొనుగోలు చేసిన యజమానులు కుటుంబసమేతంగా ఇక్కడికి వచ్చి వాహన పూజలు జరుపుకుంటారు





**ఆలరింపచేయనున్న వినోదం**

జాతరను పురస్కరించుకుని ప్రతి ఏడాది ఇక్కడ చిన్నా పెద్దలకు ప్రత్యేక వినోదపు వాతావరణం సంతరించుకుంటుంది. జాతరలో ఏర్పాటుచేసే జెయింట్‌వీల్ ్స, రంగుల రాట్నాలు, ఇతర వినోద యంత్రాలు విశేషంగా ఆకట్టుకుంటాయి. కోలంబస్, సలంబర్, మినీ ట్రైన్, బ్రేక్ డాన్స్, సాలంబో, వంటి ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకునేవిదంగా ఉంటాయి.

**ఆలయ ప్రాంగణంలో కొలువైన దేవతామూర్తులు**

శ్రీకోటమైసమ్మ ఆలయ ప్రాంగణంలో కొలువైన పలు దేవతామూర్తుల విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. పంచముఖ ఆంజనేయ స్వామి, కైలాసనాధుడు, విఘ్నేశ్వరస్వామి, సరస్వతి అమ్మవారు తదితర దేవతామూర్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. దేవాదాయ శాఖ ఆద్వర్యంలో నిర్వహించే జాతర ఏర్పాట్లు పనులు పూర్తికావస్తున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తాత్కాలిక స్నానపు గదులు, మరుగుదొడ్ల ఏర్పాట్లు జరిగాయి. అదేవిదంగా విద్యుత్,నీరు ఇతర మౌలిక సదుపాయాలను దేవాదాయ శాఖ వారు కల్పిస్తున్నారు. జాతర ఏర్పాట్లకు సంబంధించిన ట్రస్ట్ చైర మన్ పర్సా పట్టాభిమారావు,ఇవో వేణుగోపాలాచార్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేవాదాయ శాఖ, పోలీస్‌సిబ్బందికి తమ వంతు సహకారం అందిస్తూ జాతరను విజయవంతం చేసేలా సహకరించాలని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# సరస్వతీదేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

*కారేపల్లి, అక్టోబర్ 2, ప్రబాతవార్త*

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండపాలలో కొలువైన అమ్మవారు సరస్వతీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. కారేపలి శ్రీనివాసా బుక్‌స్టాల యజమాని, మండల తెరాస బిసి సంఘ నాయకులు పిల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపంలో ఆదివారం కొండా రమ్య విలాల్‌సాబ్, పిల్లి వెంకటేశ్వర్లు,కృష్ణవేణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కమిటి ఆధ్వర యంలో నిర్వహించారు. అర్చకులు తెమ్మిరాజు నాగసాయిశర్మ భక్తులు విరాళాల దాతల గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బద్రకాళి, మదనమ్మ, మదనయ్య, సుజాత, గుంసాలి, వర్ధన్, రావూరి నాగేశ్వరరావు, సురేందర్ మణియార్, వందన మణియార్, యర్రా నరసింహారావు, పగడాల



మంజుల, సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, సింగరేణి సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, ఉపేందర్, ఎస్ వెంకటేశ్వరరావు, అడ్డగోడ అయిలయ్య, బి వెంకటేశ్వర్లు, జూపల్లి కృష్ణ, జంగా వెంకటేశ్వర్లు, పాలిక లింగయ్య, రాంకిషోర్ పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

*కారేపల్లి, అక్టోబర్ 2, ప్రబాతవార్త*

భారత జాతిపిత మహాత్మాగాంధీ 153వ జయంతి వేడుకలు ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎంపిడివో,తెరాస కార్యాలయాల్లో ఎంపిపి మాలోతు శకుంతల కిషోర్, చీమలపాడు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కిషోర్, బోటితండాలో సర్పంచ్ మౌనిక, నానునగర్ తండాలో సర్పంచ్ రాంజీ, మండల కాంగ్రెస్ కమిటి ఆద్వర్యంలో వర్తకసంఘ భవనం వద్ద, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో గాంధీ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పిచారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోతు జగన్‌నాయక్, వైస్ ఎంపిపి రావూరిశ్రీనివాసరావు, ఎంపిడివో చంద్రశేఖర్, ఎంపివో రాజారావు, ఎంపిటిసి పెద్దబోయిన ఉమాశంకర , అడ్డగోడ అయిలయ్య, బత్తుల శ్రీనివాసరావు, మాలోతు



కిషోర్, ఆదెర్ల స్రవంతి,సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, మండల తెరాస ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మజీద్‌పాషా, భూక్యా రాంకిషోర్‌నాయక్, బిసి సెల్ అద్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు,షేక షఫీ, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల పార్టీ అద్యక్షులు తలారి చంద్రప్రకాష, ఎస్‌టి, ఎస్‌సి సెల్ అధ్యక్షులు మేదర వీరప్రతాప్ టోనీ, వాంకుడోతు గోపాల్‌నాయక్, సొసైటీ డైరక్టర్ హీరాలాల్, యువజనకాంగ్రెస్ వైరా ఉపాధ్యక్షులు దారావత్ వినోద్‌నాయక, తాజుద్దీన్ పాల్గొన్నారు.

మాదారంలో సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అ గాంధీజి సిద్దాంతాలు నేటి పాలకులు, ప్రజలకు ఎంతో స్పూర్తిదాయకంగా నిలుస్తున్నాయన్నారు. ఆయన చూపిన సత్యం,అహింస, నినాదాలు ఎంతో స్పూర్తినిస్తున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, కుర్రా శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ బాగం వెంకట అప్పారావు, కే





**మాదారంలో జయంతి వేడుకలు**

నాగేశ్వరరావు, ఉమారావు, పంచాయతీ వార్డు సబ్యులు పాల్గొన్నారు.

# కొమరనేని రమేష్ ఆకస్మిక మృతికి సంతాపం

*వైరా,అక్టోబర్02,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ 12వ వార్డులో కొమరనేని రమేష్ భౌతికఖాయాన్ని వైరా నియోజకవర్గ నాయకులు రాందాస్‌నాయక్ సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో మండల అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ ఏదునూరి సీతారాములు, సీనియర్ కాంగ్రేస్ నాయకులు పాలేటి నర్సింహారావు, యడ్లపల్లి వీరయ్య, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు పమ్మి అశోక్, జిల్లా నాయకులు పొదిల హరినాథ్, బోళ్ళ గంగారావు, పల్లపు కొండలు, చప్పిడి వెంకటేశ్వర్లు ఉన్నారు.






## గాంధికి నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్



*వైరా,అక్టోబర్02,ప్రభాతవార్త:*

జాతిపిత మహాత్మాగాంధి జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ కార్యాలయంలో ఆదివారం గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మదన్‌లాల్ మాట్లాడుతూ శాంతియుత పోరాట పంథా ద్వారా హక్కులు సాధించుకునే మార్గాన్ని బోధించిన భారత జాతిపిత మహాత్మాగాంధి అని గాంధిజి సేవలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాముల వెంకటేశ్వరరావు, బోడపోతుల బాబు, కొత్తా వెంకటేశ్వరరావు, మల్లేష్‌యాదవ్, చల్లా నర్సింహారావు, జాడ రాజ్‌కుమార్, మూల దుర్గాప్రసాద్, దొంతెబోయిన గోపి యాదవ్, కారుకొండ బోస్,తోటకూర వీరబాబు, పోసం శ్యామ్, యంద్రాతి గోపాలరావు, యలదండి రోశయ్య, నల్లమోతు లక్ష్మీనారాయణ, రావూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ విజేతలకు బహుమతులు



*వైరా,అక్టోబర్02,ప్రభాతవార్త:*

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో దుద్దుపూడి గ్రామంలో బతుకమ్మ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన చెరుకుమళ్ళ నళిని రూ.2116లు, కుదురుపాక పావవని, రూ.1016లు, పొన్నం పద్మజ రూ.516లు, 15 కన్సొలేషన్ బహుమతులను జిల్లా సెక్రటరీ నంబూరి మధు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, కాటేపల్లి రామకృష్ణ, హనుమాయమ్మ పాల్గొన్నారు.

## జాతిపితకు ఘన నివాళులు

*వైరా,అక్టోబర్02,ప్రభాతవార్త:*



మున్సిపాలిటీ కార్యాలయంలో మహాత్మాగాంధి చిత్రపటానికి మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వైరా గాంధీచౌక్‌లో వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, కొణతాలపల్లి సుబ్బారావు, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గాంధి విగ్రహానికి అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## పోడు సాగు రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలి:

*వైరా,అక్టోబర్02,ప్రభాతవార్త:*

అనాదిగా పోడు భూములు సాగు చేసుకొని జీవిస్తున్న గిరిజన, పేదలంరికి భూములు సర్వే చేసి హక్కు పత్రాలు కల్పించాలని సిపిఐ అసెంబ్లీ ఇంచార్జి భూక్యా వీరభద్రం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత సంవత్సర కాలం పెద్ద ఎద్దున పోరాడిన ఫలితంగా పోడు గ్రామాల్లో ఎఫ్ఆర్‌సి కమిటీలు ఏర్పాటు చేసి రైతులందరి దగ్గర నుంచి దరఖాస్తులు స్వీకరించారని గుర్తు చేశారు. వామపక్ష పార్టీలు గిరిజన సంఘం నాయకత్వాన పోరాడిన ఫలితంగా పార్లమెంటులో అటవీ హక్కుల చట్టం వచ్చిందని, ఇప్పటివరకు సక్రమంగా అమలుపరచలేక పోడు రైతులపై అనేక నిర్బందాలు అక్రమ కేసులు పెట్టారని, వాటన్నింటిని తొలగించాలని డిమాండ్ చేశారు. గిరిజనులతో పాటు పేదలు సాగు చేస్తున్న భూములకు సంపూర్ణంగా ఎఫ్ఆర్‌సి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించచి రాజకీయ జోక్యం లేకుండా ప్రతి రైతుకు హక్కు పత్రాలు అందించాలని, లేనిపక్షంలో ఆందోళన పోరాటాలు చేయాల్సి వస్తుందన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

**-పోలీసు కమీషనర్ విష్ణు ఎస్ వారియర్**

*తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 2*

తెలంగాణ బతుకమ్మ పండుగ స్ఫూర్తి ప్రపంచానికే ఆదర్శమని. తెలంగాణ సంస్కృుతికి ఈ పండుగ ప్రతీక అని ఖమ్మం పోలీసు కమీషనర్ విష్ణు ఎస్ వారియర్ అన్నారు. ఆదివారం తల్లాడలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఆద్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ బతుకమ్మ సంబరాలు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారని, ఇది మన తెలంగాణ సంస్కృుతి సాంప్రదాయానికి ప్రతీక అని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసే ఇలాంటి పండుగ మరెక్కడా లేదన్నారు. ఈ బతుకమ్మ పండుగ స్ఫూర్తి ప్రపంచానికే ఆదర్శమన్నారు. ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్యకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య, వైరా ఎసిపి ఎం.ఎ, రహమాన్, జడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులునల్లమల వెంకటేశ్వర్లు, డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, ఆర్ వీరమోహనరెడ్డి, సిఐ తాటిపాముల సురేష్, ఎస్ఐ పి.సురేష్, ఎపిఎం కొండపల్లి శ్రీదేవి, అయిలూరి ప్రదీప్‌రెడ్డి, జడ్పిటిసి దిరిశాల ప్రమీల, డి వెంకట్‌లాల్, తల్లాడ సర ్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, డి భద్రరాజు, దగ్గుల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన మహిళలు బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. తల్లాడ పాఠశాల నుండి నారాయణపురం గ్రామం వరకు బతుకమ్మలతో ర్యాలీ నిర్వహించి లూర్దుమాత పాఠశాలకు చేరుకున్నారు. గిరిజన మహిళలు బిందెలతో నృత్యాలు చేస్తూ ర్యాలీలో ఆకర్షణగా నిలిచారు.





## జెఎన్‌టియు తరపున డిజిపికి ఆహ్వానం

*తల్లాడ, ప్రబాతవార్త, అక్టోబర్ 2*



హైదరాబాద్ జెఎన్‌టియు సిల్వర్ జూబ్లీ ఫంక్షన్‌కు ముఖ్య అతిధిగా హాజరవ్వాల్సిందిగా డిజిపి మహేందర్‌రెడ్డిని డాక్టర్ కరుణాకర్‌రెడ్డి ఆహ్వానించారు. కురుణాకర్‌రెడ్డి తల్లాడ మండలం గొల్లగూడెంకు చెందిన మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ దుండేటి వీరారెడ్డి కుమారుడు. జెఎన్‌టియులో అసిస్టెంటు ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. జెఎన్‌టియు తరుపున వీరు స్వయానా డిజిపి ఇంటికి వెళ్లి ఆహ్వానించి జెఎన్‌టియు కార్యక్రమానికి తీసుకవచ్చారు.

## విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ



*సత్తుపల్లి,అక్టోబర్ 02, ప్రభాతవార్త:*

పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో భారత జాతి పిత మహాత్మాగాంధీ మరియు భారత మాజీ ప్రధాని లాల్ బహద్దూర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు పలు స్వచ్ఛంధ సంస్థలకు చెందిన వారు ముందుకు వచ్చి నోట్ పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. చదువుల తల్లి సరస్వతి దేవి ఆశీస్సులతో పాటు మహాత్మాగాంధీ మరియు నాటి భారత ప్రధాని లాల్ బహద్దూర్ శాస్త్రిలను ఆదర్శంగా తీసుకొని తమతమ భవిష్యత్‌ను తీర్చి దిద్దుకోవాలని సృజనా, లైవ్ స్వచ్ఛంధ సంస్థల నిర్వాకులు పసుపులేటి నాగేశ్వరరావు, గార్లపాటి రామకృష్ణ, జి. నర్సింహారావు, బి. శ్రీనివాసరావులు విద్యార్థినీ, విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గాంధీజీ సిద్ధాంతాలు మార్గదర్శకాలు

*కామేపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:*

శాంతి, అహింస, సత్యం అనే సిద్దాంతాలనే ఆయుధాలుగా చేసు కున్న జాతిపిత గాంధీ మహాత్ముని సూక్తులు మనందరికీ ఆదర్శప్రాయమని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆదివారం అన్నారు. పండితాపురలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఉద్యమాలతో దేశ ప్రజలను చైతన్య పరచి శాంతి, సత్యం, అహింస అనే సూక్తులను ఆయుధాలుగా చేసుకుని భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టిన ఘనత మహాత్మాగాంధీజీకే దక్కిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేకల మల్లికార్జునరావు, పాటిబండ్ల ప్రసాద్, భూక్యా నాగేంద్రబాబు, పల్లె వెంకట్ రాములు, దేరంగుల తిరుపయ్య, మేకల లక్ష్మీనారాయణ, రాయల నాగశంకర్, బాదావత్ లక్ష్మానాయక్, రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర

*కల్లూరు,అక్టోబర్ 02, ప్రభాతవార్త*



మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామానికి చెందిన టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కిలారు వెంకటేశ్వర్లు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదివారం పరామర్శించారు. కిలారు వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. వారి కుమారులు కిలారు లక్ష్మీనారాయణ, సంపత్‌లను ఓదార్చారు. పేరువంచ గ్రామానికి చెందిన ఇనపాల లక్ష్మీబాయి ఇటీవల మృతిచెందగా ఆదివారం జరిగిన దశదిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, సర్పంచ్‌లు గొల్లమండల ప్రసాద్, అంకిరెడ్డి అనూషారెడ్డి, వెంకటరెడ్డి, ప్రముఖ న్యాయవాది కాటంనేని రమేష్, ఎఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెదకంటి రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, ఎస్సీ సెల్ మండల కార్యదర్శి బొక్కా వెంకటేశ్వర్లు, గోసు రమణయ్య, దొడ్డపనేని రవి, కొమ్మిని రామారావు, దొడ్డపనేని కోటయ్య, పైళ్ళ రామారావు, పైళ్ళ విశ్వనాధం, తన్నీరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కోటమ్మ మృతిపట్ల మానవతారాయ్ సంతాపం

*కల్లూరు,అక్టోబర్ 02, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పేరువంచ గ్రామానికి చెందిన పప్పుల కోటమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కోటూరి మానవతారాయ్ పప్పుల కోటమ్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో జిల్లా కాంగ్రెస్ నాయకులు నున్నా రామకృష్ణ, నాయకులు దామాల రాజు, యూత్ నాయకులు శివ, స్థానిక నాయకులు తదితరులున్నారు.

## ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు



*కల్లూరు,అక్టోబర్ 02, ప్రభాతవార్త*

జాతి పిత మహాత్మాగాంధి జయంతి వేడుకలను కల్లూరులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటీసి కట్టా అజయ్‌కుమార్ తదితరులు గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యోద్యమంలో గాంధీ పాత్రను స్మరించుకున్నారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజనల్ పంచాయితీ అధికారి ప్రభాకర్‌రావు, ఎంపిఓ వీరస్వామి, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## చికాగో బతుకమ్మ వేడుకల్లో ఖమ్మం జిల్లా వాసి



*తల్లాడ, ప్రబాతవార్త, అక్టోబర్ 2*

అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో మండలంలోని వెంగన్నపేటకు చెందినకళ్యాణపు పూజితదీత్య పాల్గొన్నారు.

## ముస్లిం సేవా సమితి నూతన కమిటి ఏర్పాటు

**-అధ్యక్షులుగా కమల్, కార్యదర్శిగా గాలిబ్**



*తల్లాడ, ప్రబాతవార్త, అక్టోబర్ 2*

తల్లాడలో ముస్లిం సేవ సమితిని ఆదివారం ఏర్పాటుచేసారు. స్తానిక మదీనా ఆటోమొబైల్ దుకాణం వద్ద ముస్లిం సేవా సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా షేక్ కమల్, సెక్రటరీ షేక్ గాలీబ్, వీరితో పాటు కోశాధికారులుగా షేక్ మజార్, షేక్ సైదాలను నియమించారు. అదేవిధంగా సేవాసమితి గౌరవ అధ్యక్షులుగా షేక్ మస్తాన్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ముస్లిం సేవా సమితి ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. నిరుపేదలకను అభాగ్యులను ఆదుకునేందుకు కమిటి ఎపుడూ తమ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ సమితిని జిల్లా వ్యాప్తంగా కూడా విస్తరింపచేస్తామని చెప్పారు. తొలుత గాంధీజయంతి సందర్బంగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి, జానీ, అన్వర్, మెహరాజ్, యాకూబ్, సలీం, నిజాం, అక్మల్ బాషా, ఎంఇ పాషా, హైమద్, షేక్ జానీ పాల్గొన్నారు

## ఎన్‌జివో సేవలను గుర్తించిన ఎపి మానవ హక్కుల పరిరక్షణ సమితి బృందం



*తల్లాడ, ప్రబాతవార్త, అక్టోబర్ 2*

తల్లాడ మండలం అన్నారుగూడెంకు చెందిన మా రత్నమ్మ స్వచ్ఛంధ సేవా సొసైటీ నిర్వాహకులు ఇస్నపల్లి శ్రీనివాసరావు గిరిజన అడవి కోయ బిడ్డలకు చేస్తున్న సేవలు గుర్తిస్తూ ఇల్లందు గిరిజనభవన్‌లో జరిగిన కార ్యక్రమంలో ఆయన్ను పూలమాలలతో శాలువాతో సత్కరించి సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్స్ ఫౌండర్ ఉన్నం జ్ఞానసుందరీదేవి, నేషనల్ వైస్ చైర్మన్ చలమల హైమావతి, నేషనల్ కార్యదర్శి బండారు సుబ్బారావు, తెలంగాణ దిశ టీమ్ బృందం బిఎస్ ఎస్ ఎం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెనుబల్లిలో జాతిపిత గాంధీ జయంతి

*పెనుబల్లి, అక్టోబర్ 02, ప్రభాతవార్త*

జాతి పిత మహాత్మాగాంధి జయంతిని పురస్కరించుకొని ఆదివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లక్కినేని అలైఖ్య గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మహాలక్ష్మి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతిపిత కలలు కన్న భారతావనిని నిర్మిద్దాం

**-రాజీవ్ గృహకల్పలో గాంధీ జయంతి**

*ఖమ్మం రూరల్, అక్టోబర్ 2 ప్రభాతవర్త:*





పూజ్య బాపూజీ జాతిపిత మహాత్మగాంధీ కలలు కన్న భారతావనిని నిర్మిద్దామని ఖమ్మం రూరల్ ఎస్ఐ వెంకటకృష్ణ పిలుపునిచ్చారు. పోలేపల్లిలోని రాజీవ్‌గృహ కల్ప ప్రాంతంలో ఆదివారం స్కోప్ ఆర్డీ చైల్డ్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ కొప్పవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. గాంధీజీ ఒక వ్యక్తి కాదని ఉపనిషత్తులైన తత్వశాస్త్రం సహజత్వం, ఆదర్శవాదం, వ్యవహారిక సత్తావాదాల కలయిక అని కొనియాడారు. మహోన్నత వ్యక్తి నడయాడిన నేలపై మనం జీవించటం గొప్ప అదృష్టమని, భావి తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. పోలీస్ వ్యవస్థ నిరంతరం ప్రజల శ్రేయస్సుకై శ్రమిస్తుందని, ప్రజలందరూ మంచి నడవడిక కలిగి బాలల హింసపై రూపుమాపుతూ శాంతిభద్రతలను కాపాడాలని సూచించారు. దసరా పండుగ సందర్భంగా ఊరు విడిచి వెళ్లే ప్రజలు తప్పనిసరిగా పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. బాలలకు గాంధీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సత్యం, అహింసలను ఆయుధాలుగా చేసుకొని అభివృద్ధిలోకి రావాలని హితవు పలికారు. మానవ అక్రమ రవాణా ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. జాతిపిత కలలు కన్న సాధారణ జీవన విధానం మానవాళికి సేవ చేయడం ప్రతి ఒక్కరూ కర్తవ్యంగా భావించాలని ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మానవ అక్రమ రవాణా యూనిట్ బాధ్యులు భాస్కర్, నరసింహారావు, జిల్లా సమన్వయకర్త కె. శ్రీనివాస్, సభ్యులు మౌనిక, గురుమూర్తి, నరేందర్, చీకటి శ్రీను, ప్రైవేట్ శ్రీనివాస్, భద్రకాళి పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ సేవలు చిరస్మరణీయం: కందాళ

*నేలకొండపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:*





దేశ స్వాతంత్ర్యం కోసం అహింసను ఆయుధంగా చేసుకుని పోరాటం చేసి సాధించిన జాతిపిత మహాత్మాగాంధీ సేవలు చిరస్మరణీయమని శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడిం చారు. ఆదివారం మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. నేలకొండపల్లి గ్రామంలోని పెట్రోల్‌బంక్ సెంటర్‌లోని జాతిపిత మహ్మాగాంధీ విగ్రహంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళలు అర్పించారు. నాచేపల్లి, సదాశి వపురం, అనాసాగరం, ముజ్జుగూడెం గ్రామాలలో ఆసరా పెన్షన్ గుర్తింపు కార్డులు, వృద్దాప్య, వితంతు, ఒంటరి మహిళలు అయిన లబ్దిదారులకు పెన్షన్‌లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలలో మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, ఎంపిపి వజ్జా రమ్య, నేలకొండపల్లి ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల రైతుబంధు సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్ చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, వివిద దేవాలయాల చైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, బాజా నాగేశ్వరరావు, కూరాకుల నాగేశ్వరరావు, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, యెన్నబోయిన శ్రీను, వంగవీటి నాగేశ్వరరావు, గొలుసు రవి, ఎండి వాజిద్, కొండా కనకప్రసాదు, కుండా శ్రీనివాసరావు, గార్లపాటి నర్సింహరావు, మోరం మల్లయ్య, కైలాసపు వెంకటేశ్వర్లు, ప్రసాదు పాల్గొన్నారు. ముజ్జుగూడెంలో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహంకు ఆగ్రామ సర్పంచ్ ఉన్నం బ్రహ్మయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిపి వజ్జా రమ్య, స్దానిక పెట్రోల్‌బంక్ సెంటర్ నందు గల జాతిపిత మహత్మాగాంధీ విగ్రహంకు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు పాలడుగు పూర్ణచంద్ర ప్రసాదు, యలమద్ది లెనిన్, మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, బిజేపి మైనార్టీమోర్చా నాయకుడు ఎస్‌కే. షరీఫుద్దీన్ పూలమాలలు వేసి నివాళలు అర్పించారు.

## గజ్జల పట్టీలు వితరణ

*ముదిగొండ, అక్టోబర్ 2, ప్రభాతవార్త :*





మండలంలోని బాణాపురం గ్రామంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీరామ్ కమిటీ వారు దుర్గాదేవి మాలదారణ చేసినటువంటి స్వాములకు కాళ్ళ గజ్జలు పట్టీలను గోగుల వెంకటకృష్ణ తండ్రి సత్యనారాయణ బహుకరించారు. మాలదారుణ స్వాములు గజ్జలు కట్టుకొని అమ్మవారి ముందు చిందులు వేస్తుంటే భక్తులు పులకరించారు. అదే విధంగా మూలా నక్షత్రంలో అమ్మవారు సరస్వతి దేవి అవతారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రత్యేక పూజలతో దాతల సహాయంతో అమ్మవారి సన్నిదానంలో పిల్లలకు అక్షరాభ్యాసాలు చేయించారు. అనంతరం పిల్లలకు బ్యాగులు, పెన్నులు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం అవదూతేంద్ర మణికంఠ భజన బృందం భజన కార్యక్రమాన్ని శ్రీరామ్ యూత్ వారు ఘనంగా నిర్వహించారు.

# ఓడిఎఫ్ ప్లస్ గ్రామంగా కామేపల్లి

*కామేపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:*



ఓడిఎఫ్ ప్లస్ గ్రామంగా కామేపల్లిని ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, తహశీల్దార్ జి.కృష్ణ, ఎంపీవో జీవిఎస్, ఏపీవో ఏ.శ్రీరాణి అధికారికంగా ప్రకటించారు. ఆదివారం సర్పంచ్ అజ్మీరా రాందాస్‌నాయక్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామసభలో కామేపల్లిని ఓడీఎఫ్ ప్లస్ గ్రామంగా ప్రకటించచారు. ఉపాధి హామీ పథకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎ కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్, వార్డు సభ్యులు రాయల లక్ష్మయ్య, కన్నమాల వెంకన్న, కిషన్, కుమారి, కో ఆప్షన్ సభ్యులు అంతోటి అచ్చయ్య, కోటగిరి రాము, కన్నమాల రాంబాబు, ముప్పాల రాము, కొండం రమేష్, అజ్మీరా కుమార్, పంచాయితీ, వైద్య సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మీరా రమేష్ పాల్గొన్నారు.

**గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి**

గాంధీఆశయ సాధనకు కృషి చేయాలని టీపీసీసీ సభ్యులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ౧.ఈ వేడుకలలో గింజల నర్సింహారెడ్డి, దమ్మాలపాటి సత్యనారాయణ, రెడబోతు గోపిరెడ్డి, రామ్‌రెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మద్దినేని రమేష్ చౌదరి, భూక్యా లాలునాయక్, దేవుళ్ళ రామకృష్ణ, చల్ల మల్లయ్య, గుజ్జర్లపూడి రాంబాబు, బండి నరసింహారావు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, దొడ్ల వేణు, నల్లమోతు వెంకటనర్సయ్య, కొర్ర రాములు, ‾ రాయల లక్ష్మయ్య, హట్కర్ శంకర్, బట్టు నాను, విశ్వనాథం పాల్గొన్నారు.




## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



*బోనకల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామ పంచాయితీలో ఆదివారం ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభ నిర్వహించి ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులు గ్రామాభివృద్ధికి కావాల్సినటువంటి పనులను ప్రణాళికగా రూపొందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, పంచాయితీ కార్యదర్శి పరశురామ్, డిలారు సత్తారుమియా, ఫీల్డ్ అసిస్టెంట్లు సైదాబీ, అంగన్వాడీ ఆశా కార్యకర్తలు, పంచాయితీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి



*తిరుమలాయపాలెం, అక్టోబర్ 2, ప్రభాతవార్త :*

మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సి ఉందని ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ ఆదివారం పేర్కొన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. రవి అస్తమించని బ్రిటిషన సామ్రాజ్యం నుండి అహింస మార్గం ద్వారా స్వాతంత్ర్యాన్ని సాధించారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్, ఎపీవో నర్సింహారావు, కార్యాలయ సిబ్బందులు, నాయకులు పాల్గొన్నారు.

## సువర్ణ యూత్ మహా అన్నదానం

*ముదిగొండ, అక్టోబర్ 2, ప్రభాతవార్త :*



సువర్ణపురం అంబేద్కర్ సెంటర్‌లో అమ్మవారి దగ్గర సువర్ణ యూత్ మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం టిఆర్ఎస్ జిల్లా నాయకులు తుమ్మల యుగేందర్ నప్రారంభించారు. బీసీ సెల్ మండల అద్యక్షులు తోట ధర్మారావు, టీఆర్ ఎస్ గ్రామ శాఖ అద్యక్షులు అమరబోయిన వీరబాబు, వార్డు మెంబర్స్ చేకూరి రాంబాబు, చేకూరి సతీష్, గ్రామ పెద్దలు అన్నదానం నిర్వహించారు. సువర్ణ యూత్ మెంబర్స్ వేల్పుల సుమన్, అమరబోయిన మురళి, బొందల రవి, దగ్గుపాటి ప్రేమ్‌కుమార్, రావూరి వెంకటరామారావు, చూకూరి సతీష్, ఉండేటి వెంకట రామారావు, కుంభం మహేష్, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నవరాత్రి ఉత్సవాలు

*కామేపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:*

కొమ్మినేపల్లి పంచాయితీ పరిధిలోని డీబి సెంటర్‌లో కనకదుర్గమ్మ తల్లి నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్దంగా కొనసాగుతున్నాయి. విగ్రహాన్ని గ్రామానికి చెందిన స్వర్గీయ షేక్ సర్వర్ కుటుంబ సభ్యులు ఇప్పించగా ఆదివారం అన్నదానం ఖర్చును ప్రముఖ చికెన్ వ్యాపారి షేక్ రబ్బాని పాషా భరించారు కులమతాలకు అతీతంగా పలువురు ముస్లీంలు, హిందువులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేకల మల్లిబాబు యాదవ్, మూడు దుర్గాజ్యోతి, మూడు కృష్ణప్రసాద్, భూక్యా నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్ పాల్గొన్నారు.

# సమాజ సంక్షేమంలో ఛాంబర్‌ఆఫ్‌కామర్స్‌దే ప్రధాన పాత్ర

## మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**అశ్వారావుపేట రూరల్‌-ప్రభాతవార్త**

వ్యాపారికి-వినియోగదారునికి మధ్య వారధిగా పనిచేసేదే ఛాంబర్‌ఆఫ్‌కామర్స్ అని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం అశ్వారావుపేటలో జరిగిన ఛాంబం ఆఫ్ కామర్స్ నూతన కమిటి ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన ముఖ్యఅ తిథిగా పాల్గొని ప్రసంగించారు. సమస్త వాణిజ్య విభాగాలను సమన్వయపరుస్తూ.., ఎప్పటికప్పుడు మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా మార్కెట్‌ని బలోపేతం చేయడమనేది ఈ స్వచ్ఛందసంస్థ ఉద్దేశ్యమన్నారు. ఇండస్ట్రియల్ బిజినెస్ ప్రమోషన్ ప్రక్రియ కూడా ఛాంబర్ విధుల్లో ప్రధానమని, తద్వారా ట్రేడర్-కన్స్యూమర్ ల ప్రయోజనాలను కూడా ఏకకాలంలో సమకూర్చవలసిన గురుతర బాధ్యత ఈ కమిటీమీద ఉంటుందని తుమ్మల వివరించారు. సంకా ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటయిన కొత్త టీం ఈ విషయంలో విజయం సాధించి అందరికీ ఆదర్శంగా ఉండాలని ఆయన ఆకాంక్షిస్తూ ఆశీస్సులందించారు. 1983 తరువాత ఎన్‌టిరామారావు పాలన మొదలయ్యాక సమాజంలో అనూహ్యమైన అభివృద్ధి జరిగిందని, ఇదే క్రమంలో తాను మంత్రిగా పదవీ బాధ్యతలు తీసుకున్నాక ఉమ్మడి ఖమ్మం జిల్లా అందునా ప్రత్యేకించి అశ్వారావుపేట-దమ్మపేట మండలాల్లో అన్ని మారుమూల గ్రామాలకూ పక్కా రహదారులు, మంచినీటి సౌకర్యాల మీద దృష్టిపెట్టడం మూలంగా.., ఈరోజున ప్రతీ ఊరికీ బెంజికార్లలో సుఖంగా చేరుకోగలుగుతున్నారని గతాన్ని సింహావలోకనం చేసుకున్నారు. మరీ ముఖ్యంగా 1984 సంవత్సరంలో అశ్వారా వుపేట పట్టణంలో ప్రతిష్ఠాత్మక ఆచార్య ఎన్‌జి ం ˇ ం గ ా వ్యవసాయవిశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాలను స్థాపించడంతో, నాడు నాటిన ఈ విత్తనం ఎలాంటి ఫలాలను ఇస్తున్నదో ప్రస్తుత తరం కూడా గమనిస్తున్నదన్నారు. హార్టికల్చర్ పరిశోధన, కోకోనట్‌సీడ్‌గార్డెన్, సెరికల్చర్ విభాగం, ఇలా మరెన్నో సంస్థలు వచ్చాయన్నారు. ఏ ఊర్లో ఏది అవసరమైతే ఆ అభివృద్ధిని క్షణాల్లో సాధించుకునే అవకాశం మనకు దక్కిందని తుమ్మల నాగేశ్వరరావు సంతృప్తి వ్యక్తం చేశారు. మారుమూలల పల్లెల్లో ప్రభుత్వ పాఠశాలల భవనాలను పటిష్ఠపరచుకోవడం దగ్గర్నుంచి.., లోఓల్టేజ్ సమస్యలతో తల్లడిల్లుతున్న పరిస్థితులను మార్చి అనేక ప్రాంతాల్లో సబ్‌స్టేషన్లను నిర్మించుకున్నామని గుర్తు చేశారు. దబ్బతోగు, అనంతారం చెర్వు, వంటి ఇరిగేషన్ ప్రాజెక్టులు కూడా ఆ కాలంలోనే సాకారమయ్యాయన్నారు. ఈరోజు సిరులు కురిపిస్తున్న పామాయిల్ వ్యవస్థకు ఆరోజుల్లో తానే శ్రీకారం చుట్టానని, అ కృషి వల్ల ఈరోజున సన్నచిన్నకారురైతులు కూడా ఆర్థికంగా నిలదొక్కుకోవడం చూస్తుంటే.., తన జన్మసార్థకమైందని అనిపిస్తున్నదని సంతోషం వ్యక్తం చేశారు. తనకు అధికారం ఉన్నా లేకున్నా తానెప్పుడూ ప్రజలకు సేవచేయడంకోసమే పరితపిస్తుంటానని భరోసా ఇచ్చారు. శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ.., కొత్తగా ఎంపికయిన ఛాంబర్‌ఆఫ్‌కామర్స్ వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ.., వాణిజ్య పారిశ్రామిక అభివృద్ధిలో సత్ఫలితాలు సాధించాలని సూచించారు. నూతన కమిటీ ఛైర్మెన్ సంకా ప్రసాద్ మాట్లాడుతూ.., తనమీద ఇంత బాధ్యత ఉన్నందున, వ్యాపారికి-వినియోగదారునికి మధ్యన ఆరోగ్యకరవాతావరణం ఉండేలా కృషి చేస్తానన్నారు. ఇందుకోసం ప్రతీ ఒక్కరి సహకారాలను కోరతానని, తన విద్యుక్తధర్మంలో ఏవిధమైన ఆశ్రితపక్షపాతాలకు తావుండదని కూడా ప్రసాద్ చెప్పారు. దీనికి ముందు కొత్తకమిటీ ప్రమాణస్వీకారం చేసింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, సీనియర్ రాజకీయ పెద్దలు డికెఎం మహీపాల్, ఎంపిడిఓ విద్యాధరరావు, మాజీ సర్పంచ్‌లు కె.పుల్లయ్య, శీమకుర్తి.వెంకటేశ్వరరావు, ప్రస్తుత సర్పంచ్‌లు నార్లపాటి సుమతి, అట్టం రమ్య, పెద్దసంఖ్యలో పట్టణ వ్యాపారులు, రాజకీయ రాజకీయేతర ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

**ప్రభాతవార్త, ఖమ్మం అక్టోబర్ 2 :**



పూలను పూజించి ప్రకృతిని ప్రేమించే, మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు తెలంగాణ ఆడపడుచుల ందరికి మంత్రి సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ పండుగని ఆనందోత్సహాల మధ్య తగు జాగ్రత్తలతో నిర్వహించుకోవాలని మంత్రి సూచించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహిస్తూ రాష్ట్ర పండుగగా గుర్తించిందన్నారు. పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 339.73కోట్లతో కోటికి పైగా మహిళలకు వివిధ డిజైన్లలో చీరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. తెలంగాణలోని ప్రతి ఇంటికి ఓ తండ్రిలా, పెద్దన్నలా సీఎం కేసీఆర్ చీరలు, సారెలతో పండుగలను గొప్పగా నిర్వహిస్తున్నారని కొనియాడారు సద్దుల బతుకమ్మను ఇంటిల్లిపాది సంతోషంగా, ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని, మరోసారి మహిళలకు మంత్రి పువ్వాడ సద్దుల బతుక్మ శుభాకాంక్షలు తెలిపారు.

# 45వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త :**

బూర్గంపహాడ్ మండలంలోని గోదావరి వరద బాధిత గ్రామాలను పోలవరం ముంపు గ్రామాలుగా గుర్తించి 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఆర్ అండ్ ఆర్ పరిహారం అందించాలని లేదా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని సాగుతున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు నేటికి 45వ రోజుకు చేరుకున్నాయి. ఆదివారం దీక్షలో జేఏసీ కన్వీనర్ కేవి.రమణ, మేక పున్నం, గోనెల సదలు, రాయల వెంకటేశ్వర్లు, ఎస్కే గౌస్య బేగం, ఎస్కే రహీ మున్నిసా బేగం, ఎస్కే వాజిద్, రాఘవులు, వెంకటేశ్వర రెడ్డి తదితరులు కూర్చున్నరు.

# బయటికొస్తున్న బాధితులు

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 2 – ప్రభాతవార్త:**

ఆబ్కారి శాఖ దాడులు చేసి పట్టుకొని సీజ్ చేసిన వాహనాలకు నిర్వహించే వేలంపాటలో పాల్గొని తక్కువలో మంచి కండీషన్‌లో ఉండే వాహనాలను పాటలో దక్కించుకొని ఏదో ఒక వ్యాపారం చేసుకొని కుటుంబ పోషణ చేసుకుందామనుకునే వారిని ఆసరాగా చేసుకొని ఆబ్కారి శాఖలో ఉన్న కానిస్టేబుల్ తన చేతివాటం ప్రదర్శిస్తున్నాడు. ముందుగా ఎవరైతే పాటలో పాల్గొంటున్నారో వారి వివరాలు తెలుసుకొని వారి వద్ద నుంచి ముందుగా ఎంతోకొంత డబ్బులు తీసుకొని వేలంపాట సమయంలో ఖచ్చితంగా వారికే ఆ వాహనాలు దక్కేలా చేస్తున్నాడు. ఆబ్కారి శాఖలో ఇది ఎన్నో ఏళ్లుగా జరుగుతున్నా ఈ విషయం ఇంకా బయటికి రాలేదు. అయితే సదరు ఉద్యోగి మాత్రం మంచి కండీషన్‌లో ఉండే వాహనాలను మీకు ఇప్పిస్తానంటూ పాటదారుల నుంచి ముందుగానే డబ్బులు తీసుకుంటున్నాడు. ఉన్నతాధికారులకు కూడా ఇవ్వాలంటూ చెప్తూ తన విలాసాలు, జల్సాలకు వాడుకుంటున్నాడు. లక్షల్లో తన జేబులో వేసుకుంటున్నాడు. అయితే తాజాగా జరిగిన సంఘటన నేపథ్యంలో సదరు ఎక్సైజ్ కానిస్టేబుల్‌కు డబ్బులిచ్చిన వారు తాము మోసపోయామని గుర్తించి లబోదిబో మంటున్నారు. దీంతో బాధితులు ఒక్కొక్కరుగా బయటికి వస్తున్నారు. తామంతా డబ్బులిచ్చి మోసపోయామని... తమకు ఎలాగైనా న్యాయం చేయాలంటూ ఇటీవల బాధితులంతా పాల్వంచ ఆబ్కారి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి నిరసన తెలిపారు. అయితే అధికారుల మాత్రం ఈ విషయం మా దృష్టికి ఇంకా రాలేదు. సదరు ఉద్యోగి మాత్రం లీవ్‌లో ఉన్నాడు... మీరంతా పోలీసులకు ఫిర్యాదు చేస్తే యాక్షన్ తీసుకుంటామని చెప్పడంతో అందరూ ఒక్కసారిగా అవాక్కయ్యారు. ఎందుకంటే అధికారులు కూడా ఏం జరగలేదు అన్నట్లు మాట్లాడంతో బాధితులు మరింత ఆందోళన చెందుతున్నారు. అసలు తమకు న్యాయం జరుగుతుందా... తాము ఇచ్చిన డబ్బులకు కండీషన్‌లో ఉండే వాహనాలు వస్తాయా లేవా అంటూ ఆవేదన చెందుతున్నారు.

**- పెట్రేగిపోతున్న బెల్టుషాపుల నిర్వాహకులు**

జిల్లా కేంద్రంతో పాటు పాల్వంచ, అన్ని నియోజకవర్గ కేంద్రాలు, మండలాల్లో, గ్రామాల్లో ఉన్న బెల్టు షాపుల నిర్వాహకులు పెట్రేగిపోతున్నారు. గాంధీజయంతి నాడు కూడా షాపులను తెరిచి దర్జాగా మందు విక్రయించుకుంటున్నారు. అయితే గాంధీజయంతి కేవలం వైన్‌షాపులకేనా... వీరికి వర్తించదా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. పట్టణాల్లోని కొన్ని బార్ అండ్ రెస్టారెంట్‌లు కూడా రహస్యంగా గుట్టుచప్పుడు కాకుండా విక్రయాలు జరిపినట్లు తెలుస్తుంది. అయితే ఎవరైనా వెళ్లి ప్రశ్నిస్తే మాత్రం... "ఎవరికి ఏం చెప్పినా మాకేం కాదు... మేం నడిపించుకుంటాం... ఆబ్కారి అధికారులకు మామూలు ఇస్తున్నాం గా... ఇంకెందుకు భయం... మీ దిక్కున్న చోట చెప్పుకోండి..." అంటూ బెల్టు షాపుల నిర్వాహకులు సమాధానమిస్తున్నారు. అయితే ఇటీవల చంద్రుగొండ మండల కేంద్రంలోని వైన్‌షాపులకు వెళ్తే సిబ్బంది బెల్టుషాపులో అన్ని బ్రాండ్‌లు దొరుకుతాయి... అక్కడ కొనుక్కోండని చెప్పి... ప్రశ్నించినందుకు మందుబాబుపై దాడి చేసిన సంఘటన కూడా చోటు చేసుకుంది.

**- అర్ధరాత్రి మహిళ ఆబ్కారి స్టేషన్‌కు వెళ్తే స్పందన కరువు...**

పాల్వంచ కేటీపీఎస్ కాలనీలో ఉన్న ఓ బెల్టుషాపు వద్ద చుట్టుపక్కల వారు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆదివారం రాత్రి కూడా బెల్టుషాపునకు మందు కోసం వచ్చే వారి వాహనాలు, వారి తాగి తమ ఇంటి ముందే గ్లాసులు, కవర్లు, సీసాలు పడేస్తున్నారంటూ మహిళలు ఆవేదన చెందుతున్నారు. వీరి ఆగడాలు చూసి తట్టుకోలేక ఓ మహిళ తన భర్తను తీసుకొని ఆదివారం రాత్రి పాల్వంచలోని ఆబ్కారి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అయితే ఏంటమ్మా... ఎందుకు ఇక్కడకు వచ్చావని పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించే కానిస్టేబుల్ వారిని అడిగారు... సార్ మాది కేటీపీఎస్‌కు వెళ్లే దారిలో ఉంటున్నాం.. మా ఇంటి పక్కన ఉన్న కిరాణా షాపులో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.. తాగడానికి వచ్చిన వారు మా ఇంటి ముందే బైక్‌లు పెడుతున్నారు... వారు తాగిన మద్యం బాటిళ్లను కూడా మా ఇంటి పక్కనే పడేస్తున్నారు. దీంతో మరింతగా ఇబ్బందులు పడుతున్నాం.. సార్ దీన్ని ఎలాగైనా కట్టడి చేయండి...' అంటూ ఓ మహిళ ఆబ్కారి పోలీసులను కోరారు. దీంతో ఆదివారం రాత్రి కేవలం ఒకే ఒక్క కానిస్టేబుల్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. వెంటనే ఆయన... నేను ఒక్కడినే డ్యూటీలో ఉన్నా... ఎవరూ లేరు... నేను స్టేషన్‌లోనే ఉండాలి... ఎవరూ లేరు... ఎవరిని అక్కడికి పంపించాలి.. అంటూ సమాధానం ఇవ్వడంతో సదరు మహిళ ఆబ్కారి పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఆబ్కారి పోలీస్ స్టేషన్‌లో కేవలం ఒకే ఒక కానిస్టేబుల్ ఉండటం ఏంటని అందరూ ప్రశ్నిస్తున్నారు. మహిళ ఎప్పుడు అర్ధరాత్రి ఒంటరిపై వెళ్తుందే... అప్పుడే స్వాతంత్ర్యం వచ్చినట్లు అని మనం చాలాసార్లు వింటుంటాం... అయితే కేవలం ఒక మహిళ వచ్చి ఫిర్యాదు చేసినా అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో పలువురు అధికారుల తీరుపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆబ్కారి పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది లేరనే విషయంపై వివరణ కోరేందుకు 'వార్తా' విలేఖరి ఆబ్కారి సూపరింటెండెంట్‌కు ఫోన్ చేయగా... ఆయన ఫోన్ లీఫ్ట్ చేయకపోవడం శోచనీయం.

**- 'ఆబ్కారి'లో డబ్బులిచ్చి మోసపోయిన వారు చాలామందే...**

కాసులిస్తే... కాని పని అంటూ ఏదీ ఉండదంటే ఇదేనేమో.. అనిపిస్తుంది.. ఎందుకంటే ఆబ్కారి శాఖలో డబ్బులిస్తే కండీషన్‌లో ఉండే వాహనాలు తక్కువ ధరలకే వస్తున్నాయంటూ జగమెరిగిన సత్యం... అందుకేనేమో... ఆబ్కారి కానిస్టేబుల్ మాయలో పడి చాలామంది బలయ్యారనే చెప్పవచ్చు. అందుకే సదరు కానిస్టేబుల్ డబ్బులు తీసుకొని చేతులెత్తేయడంతో బాధితులు ఒక్కొక్కరుగా బయటపడుతున్నారు. వేలలో కాదో లక్షల్లో డబ్బులు తీసుకొని ఉడాయించడంతో అందరూ తాము మోసపోయామంటూ ఆవేదన చెందుతున్నారు. ఆబ్కారి శాఖలో ఎలాంటి లొసుగులు లేవని అనుకుంటున్న సమయంలో ఈ సంఘటన బయటపడంతో అన్ని శాఖల్లో అవినీతి పరులు ఉంటారనే విషయాన్ని అక్షరసత్యం చేస్తున్నారంటూ పలువురు చెప్పుకుంటున్నారు.

**- గాంధీ జయంతి నాడు కూడా మూతపడని బెల్టుషాపులు**

ఏడాదిలో ఏ ఒక్కరోజు కూడా మూతపడని బెల్టు షాపులు గాంధీ జయంతి నాడు కూడా తెరుచుకోవడంతో పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. ఎందుకంటే మన దేశానికి గాంధీజి ద్వారానే స్వాతంత్ర్యం వచ్చింది. ఆయన చేసిన పోరాటాల వల్లనే మనం ఈరోజు దర్జాగా ఉన్నాం.. అలాంటి మహనీయుడి జయంతి నాడు బెల్టుషాపులు మూసుకోకపోవడంతో పలువురు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే బెల్టుషాపులన్నీ వైన్‌షాపులకు కనెక్ట్ అయి ఉంటాయి. అందుకే శనివారం రాత్రే సరుకు మొత్తం బెల్టుషాపులకు తరలించి ఆదివారం నాడుజోరుగా అమ్మకాలు జరిపినట్లు తెలుస్తోంది. వైన్‌షాపులో కంటే బెల్టుషాపుల్లో 20 రూపాయలు ఎక్కువే ధర ఉండటంతో వైన్‌షాపులను గాంధీజయంతి నాడు మూసేసి బెల్టుషాపుల్లో అమ్మకాలు చేపట్టారు. ఈ విషయం ఆబ్కారి అధికారులకు తెలిసినా దాడులు నిర్వహించకపోవడంతో పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నిద్రావస్థలో ఉన్నారా అంటూ ఆరోపణలు చేస్తున్నారు.

**- నేను రూ.65 వేలు ఇచ్చాను : షేక్ జాఫర్, బాధితుడు**

ఆబ్కారి శాఖలో ఉన్న వాహనాల వేలంపాట గురించి తెలుసుకొని కానిస్టేబుల్‌ను కలిశాను. అతనికి నేను రూ.65 వేలు డబ్బులిచ్చాను. నేను దమ్మపేటలో మెకానిక్‌గా పనిచేస్తున్నాను. బొలోరో వాహనం ఇప్పిస్తానంటూ నమ్మబలికి నా వద్ద నుంచి డబ్బులు తీసుకున్నాడు. బండి కండీషన్ బాగో లేకపోయినా నేను మెకానిక్ కాబట్టి అన్ని సరిచేసి నడిపించుకోవచ్చని అనుకున్నాను. కానీ మమ్మల్ని చాలా మోసం చేశారు. ఈ విషయంపై పోలీసులను ఆశ్రయిస్తాం. ఫిర్యాదు చేస్తాం.